fmpb

# మిత్రుల మిషనరీ సమాచారం

Volume 12 Issue 9 సెప్టెంబర్ 2022

## WAKE UP CALL



WAKING UP GOD'S PURPOSE IN US

**AWAKE, AWAKE O ZION,**

clothe yourself with strength.
Put on your garments of splendor... Isa 52:1

## మేల్కొలుపు పిలుపు

# ప్రథమ పంక్తి...




"స్లీపింగ్ జయింట్ గెట్స్ ఏ వేకప్ కాల్" (మహాకాయులకు మేలుకొలుపు )అనేది "పెట్రా -వేకప్ కాల్ " అనే పాత క్రైస్తవ సంగీత ఆల్బమ్‌లోని ఒక సుపరిచితమైన పదబంధం. ఇందులోని గాయకులు, విశ్వాసులను మహాకాయులుగా వర్ణిస్తారు. మనం నిజంగా మహాకాయులమా? మనం శారీరకంగా మహాకాయలము కాదు గానీ,ఆత్మీయంగా మహాకాయులమే. ఎందుకంటే, అత్యంత శక్తివంతుడైన దేవుడు మనతో, మనలో ఉన్నాడు కాబట్టి. చాలాసార్లు మనలో ఉన్న ఈ శక్తిని గుర్తించడంలో మనం విఫలమవుతూ ఉంటాము. ఏ పనినైనా చేయగల సామర్థ్యం కలిగిన ఈ మహాకాయలు, చాలాసార్లు నిద్రిస్తూనో లేక తాము అత్యుత్సాహంతో చేయవలసిన పనిని చేయకుండానో ఉండిపోతూ ఉంటారు. ఇటువంటి పరిస్థితుల్లో, దేవుడు తన దైవిక, శక్తివంతమైన, ప్రభావవంతమైన స్వరంతో, మేల్కొలుపుకైన పిలుపును ఇస్తూ ఉంటారు. మనలోని శక్తినంతటినీ కదిలించగల ఆ స్వరాన్ని వినడానికై మనం కూడా కదిలించబడతాము. అయితే ఈ స్వరం ఎంతో మృదువైనది. అది మనలోని కార్యశీలతను లేవదీసి ప్రేరణనిస్తుంది . మనం మన వైఫల్యాలు, నిరుత్సాహాలు, వ్యాధిబాధలు, అవమానాలు అనే దుమ్ము ధూళి ( మన తలపై ఉన్నది బరువైన బండరాయి కాదు అది కేవలం దుమ్ము ధూళి మాత్రమే) నుండి 'మేల్కొనాలని' లేక 'లేచి నిలబడాలని' కోరుకుంటున్నారు (ఎజ్రా 9:5). మనం బలపడాలని (యెషయా 52:1), కోల్పోయిన దాన్ని తిరిగి చేజిక్కించుకోవాలనీ (ద్వితీ 2: 24) దేశానికి విడుదల కలగజేయాలనీ (న్యాయ 7:9) మన కొరకు ఉద్దేశించబడిన పోరాటాలలో గెలవాలనీ, దైవ పరిచర్యను చక్కగా చేయాలనీ, మిగిలి ఉన్న వారిని బలపరచాలనీ (ప్రకటన 3:2), సుందరమైన వస్త్రం ధరింపజేయాలనీ (యెషయా 52:1) ఉత్సాహానందాలతో గంతులు వేయాలనే (యెషయా 26:19) అనే ఉద్దేశాలతో దేవుడు మనల్ని మేల్కొపాలని కోరుకుంటున్నారు. అలారపు గడియారం మనల్ని నిద్ర లేపగలదు గానీ, మంచంపై నుండి ఈడ్చుకు వెళ్ళలేదు. పరిస్థితులు, వార్తలు, సంఘటనలు మొదలైనవి., మనం అంత్యదినాలలో ఉన్నామని అరచి చెప్తున్నాయి. ఈ రోజు మేలకొలుపును గ్రహించగలుగుతున్నామా! దేవుడు, ఆయా సమయాలకు అనుగుణంగా -స్వతంత్ర నాయకులను, న్యాయాధిపతులను, రాజులను, ప్రవక్తలను, అపోస్తులను మేల్కొలిపారు. ఈ రోజు అదే విధమైన మేలకొలుపు నిన్ను కూడా చేరుతున్నది. యేసుక్రీస్తు నిన్ను మేలుకొలుపుచుండగా, నీ ప్రతిచర్య ఏమిటి? మన దేశం పట్ల ఆయనకున్న అపారమైన ప్రేమతో, ఆయన ఈ పని చేస్తున్నారు. మనం లేచి నిలబడదామా లేక తిరిగి నిద్రలోకి వెళతామా అనేది మన సొంత ఐచ్ఛికత. మన పట్ల యేసుక్రీస్తుకు అసామాన్యమైన, అద్భుత ఆశీర్వాదాలు, ఉద్దేశాలు కలిగి ఉన్నారు. ఆ అనుభవాన్ని ఇవ్వడానికి ఆయన మనల్ని కేవలం మేల్కొల్పగలరు. లేచి వెళ్ళవలసింది మనం మాత్రమే! మనలో ఉన్న మహాకాయుడు మేల్కొని ఉన్నాడా!

– **మెర్సీ సెల్విన్** (సమాచార విభాగం)

మనం ఆత్మీయ మేల్కొలుపు పొందాలని నేను ప్రార్థిస్తూ ఉంటాను. అయితే అది ప్రతి వ్యక్తి నిత్య నూతనంగా క్రీస్తుకు తనను తాను సమర్పించుకున్నప్పుడు మాత్రమే సాధ్యపడుతుందని భావిస్తాను. బిల్లీగ్రహం

అందుకు వారు - లెండి, వారిమీద పడుదము, ఆ దేశమును మేము చూచితిమి, అది బహు మంచిది, మీరు ఊరకనున్నా రేమి? ఆలస్యము చేయక బయలుదేరి ప్రవేశించి ఆ దేశమును స్వాధీనపరచుకొనుడి. న్యాయా 18:9

ఈ ప్రపంచంలో లక్షల లక్షల మంది చనిపోతూ ఉన్నారు. నీవు నిద్రిస్తూ ఉన్నప్పుడు, నీవు సరదా కాలక్షేపాలు చేస్తూ ఉన్నప్పుడూ... వారు మరణిస్తూ ఉన్నారు! 'మా కోసం ఎవరు వెళ్తారు?' అని దేవుడు అడుగుతూ ఉన్నారు. లియొనార్డ్ రేవన్‌హిల్

పట్టణపు గవునులు భూమిలోనికి క్రుంగిపోయెను. దాని అడ్డగడియలను ఆయన తుత్తునియలుగా కొట్టి పాడుచేసెను. దాని రాజును అధికారులును అన్యజనులలోనికి పోయియున్నారు. అచ్చట వారికి ధర్మశాస్త్రము లేకపోయెను. యెహోవా ప్రత్యక్షత దాని ప్రవక్తలకు కలుగుట లేదు. విలాప 2:19

స్నేహితుల సార్వత్రిక ప్రార్థనా దళం ఒక స్వదేశీ సంస్థ. భారతదేశంలో సువార్త అందని ప్రజలకు ప్రభువైన యేసు సువార్తను ప్రకటించే ఒక మిషనరీ ఉద్యమం.
మిత్రుల మిషనరీ సమాచారం ఎఫ్.ఎమ్.పి.బి. అధికారిక మాసపత్రిక.
దేశమంతటా క్రైస్తవ సంఘం పక్షంగా సంఘ స్థాపనకై ఎఫ్.ఎమ్.పి.బి. కృషిచేస్తుంది.
ఎఫ్.ఎమ్.పి.బి. వివిధ ప్రజా జాతులకు సంపూర్ణంగా సువార్త ప్రకటన చేస్తుంది.
ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించడానికై సంఘాల, సంస్థల, కుటుంబాల, వ్యక్తుల ప్రార్థనా, ఆర్థిక సహకారాన్ని ఎఫ్.ఎమ్.పి.బి. ఆపేక్షిస్తుంది.

**For remarks, recommendations and requests**
**feedbackfmpb@fmpb.org**


ప్రచురణ – సంపాదకుడు
ఎస్. సుదర్శన్ థామస్ జయరాజ్

**FRIENDS FOCUS**

*A monthly blossom of FMPB*

| SUBSCRIPTION | INDIA | FOREIGN |
|---|---|---|
| Annual | Rs.100 | Rs.600 |
| Life | Rs.1500 | Rs.5,000 |

H.Q: 29, High School Road, Ambattur,
Chennai - 600 053
Tel: +91-44-2657 0404 Fax: 2657 3353
Cell: 9444394342
E-mail: info@fmpb.org
Web site: www.fmpb.co.in

**Layout and Preparation:**
Communication Dept., fmpb

# ప్రధాన కార్యదర్శి కలం నుండి...



సువార్త అందని భారతీయులందరికీ సువార్త అందించే పరిచర్యలో ప్రియ భాగస్వాములైన మీ అందరికీ, ప్రభువైన యేసుక్రీస్తు వారి ఘనమైన నామంలో శుభములు తెలియజేస్తున్నాను.

ఈ నెల సంపాదకీయాన్ని, ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ నందలి ఎన్ఐఎం నుండి వ్రాయుటకు దేవుడు ఎంతో సహాయం చేస్తున్నారు. ఎఫ్ఎంపిబి సేవకులందరి పరిచర్య ద్వారా, ఆగస్టు నెలలో దేవుని నామం ఎంతో ఘనపరచబడింది. మనం జ్ఞానులమని, ఘనులమని, గొప్ప వంశానికి చెందిన వారమని దేవుడు మనలను ఈ పరిచర్యకై ఏర్పరచుకోలేదు (1 కొరింథీ 1:26). మనం తృణీకరించబడిన వారము, ఎన్నికలేని వారము, నీచులమనీ దేవుడు మనలను ఏర్పరుచుకున్నారు (1 కొరింథీ 1: 27,28). ఇటువంటి స్థాయి గల మనలను దేవుడు తన దైవ రాజ్య పరిచర్యలో పాలుపంపులు పొందటానికి ఎందుకు ఏర్పరచుకున్నారు? అనే ప్రశ్న ఉద్భవించక మానదు. ఈ ప్రశ్నకు దేవుని వాక్యం ఇలా సమాధానం ఇస్తున్నది - జ్ఞానులను, బలవంతులను సిగ్గుపరచుటకు; ఎన్నికైన వారిని వ్యర్థము చేయుటకు; దేవుడు మనలను ఏర్పరచుకున్నారు (1 కొరింథీ 1:27, 28, 29). దేవుడు అత్యున్నతుడు, మనము అత్యల్పులము, అనే వైఖరితో మనం ప్రభువు సేవ చేద్దాం.

## జార్ఖండ్ సమావేశం

జార్ఖండ్ సందర్శన సందర్భంగా జరిగిన సంతాల్, మాల్టో మిషనరీల సహాయ కార్యదర్శుల సమావేశం ఎంతో ఫలభరితమయింది. సంతాల్ తెగవారు అందరినీ మన పరిచర్య ప్రాంతంలో ఉన్న సంతాలు తెగవారినందరిని చేరుకోవాలని విశాల దర్శనం గురించి అందరం కలిసి సమాలోచన చేశాము. ప్రాంతాలవారీగా జరుగుతున్న పరిచర్యను, విశ్వాసులతో కలిసి చేయదలుస్తున్న క్రియాశీల కార్యాచరణ వివరాలను మిషనరీలు కలిగి ఉన్నారు.

## నాగపూర్ -ప్రాదేశిక స్థాయి కార్యదర్శుల సమావేశం

జులై 27 నుండి 29 వరకు నాగపూర్‌లో జరిగిన త్రైమాసిక ప్రార్థన సమీక్ష ప్రణాళిక సమావేశానికి ఫీల్డ్ ప్రాదేశిక కార్యదర్శులు, తమ తమ కుటుంబాలతో కలిసి హాజరయ్యారు.

## అరుణాచల్ ప్రదేశ్‌లోని జిరో వ్యాలీలో నిర్వహించబడిన ఏబిఏ సమావేశం.

2022 ఆగస్టు 8 -9 తేదిలలో అరుణాచల్ ప్రదేశ-లోని జిరో పర్వత సానువుల్లో, అపాతాని బాప్టిస్ట్ అసోసియేషన్ వారు తమ నాయకత్వ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. 8వ తేదిన ఏబిఏ -ఎఫ్-ఎంపిబి ల మధ్య అవగాహన, సహాయ సహకారాల ఒప్పంద కార్యక్రమాలను నూతనీకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉత్తర భారత దేశ మొబిలైజేషన్ కార్యదర్శి గారైన రెవ. ఫ్రాంక్లిన్ యం.వై పాధం గారు, ఈశాన్య భారతదేశ మొబిలైజేషన్ కార్యదర్శి గారైన సహోదరి డోన్జాబిన్ గారు, నాగాలాండ్ మొబిలైజేషన్ సెక్రటరీ గారైన రెవ. హుతోయ్ అచుమీ గార్లు ఎఫ్ఎంపిబి తరపున హాజరయ్యారు.

## ఎన్‌బిసిసి సమావేశం

పైన తెలుపబడిన మొబిలైజేషన్ కార్యదర్శులతో కలిసి నేను అరుణాచల్‌లోని నాగర్లగూన్‌లో ఉన్న న్యిషి బాప్టిస్ట్ చర్చి కౌన్సిల్ కేంద్ర కార్యాలయాన్ని సందర్శించాను. అక్కడి ప్రధాని కార్యదర్శియైన రెవ. తార్ చోయ గారు మమ్మల్ని ఎంతో సాధనంగా ఆహ్వానించారు. ఎన్‌బిసిసితో ఎఫ్-ఎంపిబికి ఉన్న సంబంధ బాంధవ్యాలను మరింత

బలపరచుకోవడానికి ఈ సమావేశం ఎంతో ఉప-యోగపడింది.

## ఎన్ఈజెడ్ మిషనరీల సమావేశం

2022 ఆగస్టు 9 నుండి 11 వరకు “ఈశాన్య భారతదేశ మిషనరీల ఆధ్యాత్మిక జీవన సమావేశం” అరుణాచల్ ప్రదేశ్‌లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి 150 మంది మిషనరీలు తమ కుటుంబ సభ్యులు, పిల్లలతో కలిసి పాల్గొన్నారు.

## తిరుచ్చి - తంజావూరు సిఎస్ఐ డయోసిస్ బిషప్ గారి చేతుల మీదుగా మన మిషనరీల ప్రతిష్టాపన

తిరుచ్చిలో, ఆగస్టు 14న అద్భుతంగా ఏర్పాటు చేసిన కూడికలో- తిరుచ్చి- తంజావూర్ డయోసిస్ సిఎస్ఐ డయాసిస్‌కు చెందిన ఘన రెవ. డాక్టర్ డి చంద్రశేఖరన్ గారు విచ్చేసి ఎఫ్ఎంపిబికి చెందిన నలుగురు మిషనరీలను దైవ పరిచర్యకై ప్రతిష్టించారు. మన మిషనరీల ప్రతిష్టాపనకై ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం కమిటీ సభ్యులందరికీ, శ్రీ. బిషప్ గారికి ఎఫ్ఎంపిబి వారు ఎంతో కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. భారత దేశ పరిచర్య పట్ల, ఎఫ్-ఎంపిబి పరిచర్య పట్ల ఎంతో భారం కలిగి సహాయ సహకారాలు అందిస్తున్న తిరుచ్చి- తంజావూర్ డయోసిస్ కార్యాలయ సభ్యులందరి బట్టి దేవుని ఎంతగానో స్తుతిస్తున్నాం.

## ఉపవాస ,ప్రార్థన దినాలు

ఆగస్టు 12 నుండి 14 తేదిలలో -మన కేంద్ర కార్యాలయాలు, ఫీల్డులు, మొబిలైజేషన్ ప్రదేశాలలో ఉపవాస ప్రార్థనా దినాలను కలిగి ఉన్నాం. దక్షిణ భారతదేశం,పాండీ, తమిళనాడు మొబిలైజేషన్ కేంద్రాలలో 5,628 మంది సభ్యులు ఉపవాస, ప్రార్థన లకు హాజరయ్యారు. ఉత్తర భారత దేశంలో 10,000 మందికి పైగా ఈ ఉపవాస, ప్రార్థన దినాలకు హాజరయ్యారు. ఈ ప్రార్థనా దినాలను ఎంతో సవ్యంగా నిర్వహించిన -డివిజన్ స్థాయి మొబిలైజేషన్ నాయకులు, ప్రార్థనా విభాగ నా-యకులు బట్టి దేవుని ఎంతగానో స్తుతిస్తున్నాము.

## మిషనరీ ఆల్బం ముద్రణ

మన మాసపత్రిక చందాదారులందరికీ పంపించడం కోసం, ఎఫ్ఎంపిబి -సమాచార శాఖ విభాగం వారు మిషనరీ ఆల్బంను తీసుకువచ్చారు. మన మిషనరీల ముఖాలను, వారి పిల్లల ముఖాలను చూస్తూ వారి కొరకు క్రమంగా ప్రార్థించడం ఎంతో అద్భుతంగా ఉంటుంది. ఇందులో భారతదేశపు పెద్ద మ్యాప్ కూడా ఉంటుంది. అందులో మన ఎఫ్ఎంపిబి ఫీల్డుల గుర్తులను పెట్టడం జరిగింది. ఇటువంటి ఆల్బంను పొందుపరిచి, తీసుకువచ్చిన సమాచార శాఖ వారిని నేను ఎంతగానో అభినందిస్తున్నాను.

## నిర్వహించబోతున్న కార్యక్రమాలు

సెప్టెంబర్ మాసంలో నిర్దేశించబడిన కొన్ని ముఖ్యమైన కార్యక్రమాల కొరకు ప్రార్థించమని మిమ్మల్ని కోరుచున్నాను.

6, 7 తారీఖులలో మన పరిచర్య, భారతదేశం కొరకు డివిజన్ స్థాయి- కార్యదర్శుల, ప్రధాన కార్యదర్శుల ఉపవాస ప్రార్థనా సమావేశం ఉండబోతున్నది. ఆ తరువాత 8,9 తారీఖులలో సమీక్ష ప్రణాళిక సమావేశాలను కూడా కలిగి ఉండబోతున్నాం.

10వ తారీఖున ఆర్థిక నిర్వహణ కమిటీ సమావేశం ఉండబోతున్నది. ఆ తరువాత 17, 18 తారీఖులలో నిర్వహణ కమిటీ సమావేశం ఉండబోతున్నది.

24 వ తారీఖున కార్యనిర్వాహ కమిటీ వారి సమావేశం, 25న చెన్నైలో సర్వసభ్య సమావేశం ఉండబోతున్నాయి.

20 నుండి 23 వ తారీకు వరకు బెంగళూరులో నిర్వహించబోతున్న ఇండియా మిషన్ అసోసి-యేషన్ వారి ఏజీఎం సమావేశానికి నేను హాజరుకాబోతున్నాను.

బలమైన ఎఫ్ఎంపిబి పరిచర్యకు మీ నిరంతర ప్రార్థనలే కారణం.

ప్రభువు పరిచర్యలో మీ సహ ప్రయాణికుడు



**రెవ. జాన్ బెల్లిన్ ఎస్.**

# ఓ సీయోను మేలుకో - యెషయా 52:1



**సీయోనూ, లెమ్ము లెమ్ము, నీ బలము ధరించుకొనుము. పరిశుద్ధ పట్టణమైన యెరూషలేమా, నీ సుందర వస్త్రములను ధరించుకొనుము. ఇకమీదట సున్నతిపొందని వాడొకడైనను అపవిత్రుడొకడైనను నీ లోపలికి రాడు.**

## సీయోను

పాతనిబంధనలో 158 సార్లు, క్రొత్త నిబంధనలో 7 సార్లు 'సీయోను' అనే పదం చూడగలం. మొదటిలో ఈ పదం యెరూషలేం పట్టణంలో కొండగా ప్రస్తావించబడి యెరూషలేం దేవాలయం కట్టబడిన తర్వాత నిబంధన చేయబడిన ఇశ్రాయేలీయులు సీయోను'గా పిలువబడ్డారు. దేవుడు తన ప్రజలను సంబోధించినపుడు సీయోనుగా పిలిచాడు.

## విమోచనకు పిలుపు

సీయోను లెమ్ము, లెమ్ము...

సీయోను లెమ్ము, లెమ్ము! అనే పిలుపు, ఓడిపోయిన తన స్వంత ప్రజలును విడిపించుటకు పిలుపు, ఈ లోకాధికారి ఆధీనంలోనున్న (ప్రభుత్వం క్రింద) వారి పట్ల దేవుడు శ్రద్ధ కలిగి ఉన్నాడు. దీనికి కారణం వారు అపవిత్రత, నిర్దయ, అవివేకం, పనికిరాని స్నేహం. దేవుడు తన ప్రజలతో నిబంధనను మర్చిపోడు, తన స్వంత ప్రజలే అపనమ్మకస్థులుగా ఉన్నప్పటికీ తన నిబంధనను నెరవేర్చుతాడు.

తన ప్రజల నాగరికత, జనాభా, వారి ఆస్తిపాస్తులు, నైపుణ్యాలను బట్టి దేవుడు ఎన్నుకోడు. ఈజిప్టులో సంచారులుగా తిరుగుతూ నలిపోగుతున్న పరిస్థితుల్లో దేవుని కళ్ళలో కృపను వారు చూడగలిగారు. వారు శత్రువులను ఓడించారు, రాజ్యాలను జయించారు. ఆయన సహాయంతో సంఖ్యాపరంగా పెరిగారు. వారి గురించి వినినప్పుడు ప్రతి దేశం భయకంపితులయ్యారు. తమ దేవుని విడిచి, దూరంగా వెళ్ళిన కారణాన, వారి సౌఖ్యాన్ని కోల్పోయారు, బంధకాలలో నివసించేవారు. పశ్చాత్తాపపడానికి, తిరిగి లేవడానికి తన ప్రవక్తల ద్వారా దేవుడు వారికి పిలుపునిచ్చాడు.

దేవుని పిల్లలు ఎప్పుడైతే లోకాన్ని ప్రేమిస్తారో,

అన్యాయంతో రాజీపడతారో, యిష్టపూర్వకంగా పాపంలో చిక్కుకుంటారో అప్పుడు ఓటమిని ఎదుర్కొంటారు. అయితే మన విమోచకుడు పడిన స్థితిలో నుండి లేవాలని, ప్రకాశించాలని తద్వారా బంధకాలలో నివసించకుండా ఉండాలని కోరుకుంటున్నాడు.

## విమోచన కొరకు బలము

బంధకాలలో ఉన్న దేవుని పిల్లలు దేవుని శక్తి తిరిగి పొందాలని, విడిపించడాలని ఆశిస్తారు. దేవుడే వారి విజయానికి సహాయం చేయాలని వారు ప్రాధేయపడతారు. అయితే దేవుడు పనిచేయుడానికి కావల్సిన శక్తిని ధరించుకోమని (యెషయా 52:1) సెలవిస్తాడు. దేవుని పిల్లల అపజయం వారి అంతరంగ పురుషునికి గ్రుడ్డితనం కల్గిస్తుంది; దేవుడు వారిని విడిచిపెట్టాడు కాబట్టి వారి శత్రువులు వారిపై విజయం పొందారని వారు తలస్తారు. వారి పాపమునుబట్టే వారు ఓడిపోయినట్టు వారు గ్రహించారు. ఈ విషయాలను దేవుడు ప్రవక్తయైన యెషయా ద్వారా తెలియజేశాడు. వారు పశ్చాత్తాపపడి, సమాధానపడితే వారు విమోచింపబడతారు. అవును, ఎప్పుడైతే దేవుని ప్రజలు దేవుని చిత్తాన్ని నెరవేర్చుతారో చరిత్ర అంతటిలో ఆయన బలం, వారికి సరిపోతుంది. వారు ఎన్నో విజయాలను పొందారు. ఈనాటికి దేవుని శక్తి తగ్గిపోలేదు. దేవుడు తన పిల్లలకు సాతానును జయించడానికి ఆయన శక్తిని, బలాన్ని అనుగ్రహిస్తాడు (లూకా 9:1, 10:19). ఎదుగుతున్న విశ్వాసిగా కన్నా ఆయన కోసం శక్తివంతమైన శిష్యునిగా ప్రతి ఒక్కరు జీవించాల్సిన అవసరత ఎంతైనా ఉంది. పైకి భక్తి గలవారంగా ఉంటూ దాని శక్తిని ఆశ్రయించనివారుగా ఉండకూడదు (2 తిమోతి 3:5). మన జీవితాలలో, పరిచర్యలో ఆయన చిత్తాన్ని తెలుసుకొని, సంపూర్తి చేసుకునేటట్లు ఆయన శక్తితో మనం ఆవరించబడుదుము గాక.

## విమోచనకు షరతులు

*యెరూషలేము పట్టణమా... నీతి అను వస్త్రముతో అలంకరించుకొనుము.*

బబులోను చెఱలోనున్న దేవుడు తన ప్రజలను యిక్కడ పిలుస్తున్నట్లుగా కనబడుతుంది. నీతియను వస్త్రమును ధరించుకొనినవారై, ఆ విమోచనము కొరకు నిరీక్షణతో ఎదురుచూస్తూ... సిద్ధపడేవారిని బందీలుగా ఉండవద్దని సెలవిస్తున్నాడు. నీతియను వస్త్రము శుభ్రము చేయకుండా ఎంతమాత్రము మన్నిక రాదు. ఆయన దాని పవిత్రతను, పరిశుద్ధతను కోరుతాడు. అది అవసరం గనుక వారి మధ్య నివసిస్తాడు, విమోచిస్తాడు.

అవును విమోచకుడైన మన దేవుడు పరిశుద్ధుడు (ప్రక 22:1). మనం ఆయన పనిని అనుభవించినట్లయితే మనం, మన పరిస్థితులు పరిశుద్ధపరచబడాలి, ఇది ఎంతో ఆవశ్యకం (యెహోషువ 3:3). ఈ లోక స్నేహం దేవునితో వైరమని పరిశుద్ధ లేఖనాలు తెల్పుతున్నాయి (యాకోబు 4:4). బీదలను వెక్కిరించువాడు, దుష్టులు నిర్దోషులని తీర్పు

తీర్చువాడు, నీతిమంతులు దోషులని తీర్చు తీర్చువాడు, వీరిద్దరును యెహోవాకు హేయులు (సామె 17:15). అటువంటి వారిని దేవుడు ఎంతమాత్రము ఆయన విమోచన ప్రణాళికలో తీసుకోడు.

పరిశుద్ధుడగువాడు పరిశుద్ధునిగానే ఉండనిమ్ము అనే ఆజ్ఞను ఆయన మనకిచ్చాడు (ప్రక 22:2). మన జీవితంలో ఆయన విమోచన ప్రణాళిక నిరంతరం సాగాలంటే, మన వ్యక్తిగత, కుటుంబ, సంఘ మరియు పరిచర్య జీవితాల ద్వారా అత్యంత పరిశుద్ధతను కల్గియుండడానికి కోరుకోవాలి.

## విమోచన వాగ్దానం

*సున్నతి లేనివాడు, అపవిత్రుడు ఎంతమాత్రమును తిరిగి ప్రవేశింపలేడు.*

ఆయన ప్రజలు ఆయన బలంతో నింపబడి, ఆయన కోసం నిలబడినప్పుడు, ఆయన భద్రతకు భరోసా ఇస్తాడు. ఎన్నో సవాళ్ళతో కూడిన పరిస్థితులలో ఆయన మహిమ ప్రత్యక్షపరచబడుతుందని ప్రభువు యొక్క మహిమ బయలుపరచబడి, అందరు దానిని చూడడం జరిగింది. ఆయన పెదవులు బయలపరుస్తాయి (యెషయా 40:5). ఆయన ప్రజలు వారి జీవితాలలో పడిపోయినప్పుడు దేవుడు తన ప్రవక్తల ద్వారా వారికి ఏం జరుగుతుందో తెలియజేసేవాడు. అత్యవసర కాలాలు వేగంగా ముందుకొస్తున్నాయి. వారి పాపముల నుండి మళ్ళింపబడి, ఆయనను వెదికితే, వాగ్దాన ప్రజలను ఆయన కోసం విమోచిస్తానని చెప్పడం గమనార్హం. ఈ వాగ్దానం ఒక ప్రత్యేక కాలానికి మాత్రం కాదు, ప్రత్యేక పరిస్థితికి కాదు. ఈ వాగ్దానం మనకి కూడా ఇవ్వబడింది. మొదటి, రెండవ రాకడకు విమోచన కొరకు కూడా.

ఈ రోజు మనం ఎదుర్కొంటున్న సవాళ్ళు, పరిస్థితులు గుర్తుచేసేదేమంటే అవి ఎంతమాత్రం శాశ్వతం కావు. దేవుని మహిమ మన జీవితాల్లో, కుటుంబాల్లో, పరిచర్యలో, మన దేశంలో అవి ప్రత్యక్షపరచబడతాయి. అవి మనమందరం చూడగలం. ఎవరైతే దేవుని మహిమపరచరో, దేవుని ప్రజలను ఎవరు నిందిస్తారో, వారు అణచివేయబడతారు. అయితే ఆయన ప్రజలకు ఇది కష్టసమయాలలో నిరీక్షణ కలదు. ఈ అంత్యదినాలో జీవిస్తున్న మనం దేవుని శక్తిచే నింపబడాలి. పరిశుద్ధతతో మేల్కొవాలి, రాజ్యపు విలువలతో దేశాన్ని రక్షించాలి, విడిపించాలి. దేవుని బలముచే కష్టపడాలి, దేవుని వాగ్దానం మన జీవితాలలో నెరవేర్చబడాలి. ఆయన రాకడ నిమిత్తం కనిపెట్టడానికి, పనిచేయడానికి, జీవించడానికి అటువంటి కృపను దయచేయును గాక.

**– రెవ. డానియేల్ డేవిడ్**

సెక్రటరీ, ప్రేయర్ వింగ్



FRIENDS MISSIONARY PRAYER BAND
நண்பர் சுவிசேஷ ஜெபக்குழு
செயல் வீரர் கீதங்கள்
மாநில முகாம் 2022
கருப்பொருள்:
உன்னத திட்டத்தை நோக்கி
எரேமியா 29:11
PENDRIVE VOL - 3
Music: D. John Selwyn
Art & Design • Stephen S | Produced by • FMPB Communication Dept. |
Executive Producer • FMPB - General Secretary • www.fmpb.co.in |
SONG | LYRICS | VOCAL
Unnatha Thittam Thantha | J.J. Harris | Krithika Babu
Introduction | Vasanthi Emmanuel | Vasanthi Emmanuel
Marathavar Yesu | Cymer Selwyn | Timmy Madhukar
Meetparin Kural Ennai | Thomson Asir | Catherine Ebenezer
Dhooya Aviyanavar | Emil Jebasingh | Krithika Babu
Amanacku Chediyoh | Andrew Jawahar | Catherine Ebenezer
Yesuvai Solluvom | Jebakumar Periyasamy | Nellai Prabaharan
Oru Kuppi Thailathin | Kingsley Arunothaya Kumar | The Arch Note
Pirar Vazha Vendumenil | Thomas Thangaraj | Dinesh
Aandaandu Kalamai | EDA Dhanaraj | Prabhakar
Unnatha Thittaithai Niraivetra | Cymer Selwyn | Timmy Madhukar
PRESS HERE
400+ SONGS
நண்பர் சுவிசேஷ ஜெபக்குழுவின்
காலத்தால் அழியாத ஆத்ததரிசன
மிஷனெரிப்பாடல்கள் இவை!
இயக்கத்தின் முன்னோடித்
தலைவர்களால் எழுதப்பட்டு,
இக்காலத்துக்கேற்ப இசையமைக்கப்பட்டு,
இந்திய தமிழ் திருச்சபைகளில் ஆவிக்குரிய
அதிர்வலைகளை உருவாக்கிவரும்
இனியப் பாடல்கள் இவை!
பரி.ஆவியானவர் நம்மில் நிச்சயம்
இடைபடுவார்!
இந்தியர்களை இயேசுவுக்குச் சொந்தமாக்க
இணைந்துச் செயல்படுவோம்!
friends missionary prayer band
29, High School Road, Ambattur, Chennai - 600 053
communication@fmpb.org | www.fmpb.co.in
+91 44 2657 0404 | +91 44 2657 4343
mp3
4GB MEMORY
© & © 2022 fmpb media
All rights reserved by Friends Missionary Prayer Band. Unauthorized copying and broadcasting of this audio recording and making video from this is prohibited.
ALL TIME FAVOURITE
SONGS
400+
SONGS
Songs of Years
1998 - 2022
PENDRIVE
VOL - 3
கருப்பொருள்:
உன்னத திட்டத்தை நோக்கி
எரேமியா 29:11
GET YOUR
USB PENDRIVE
DONATION Rs.200/-
FMPB CHENNAI - 53
044 26570404 / 9841973060

# Missionary Biography



## శ్రీమతి. కందిపప్పు వైఢూర్యం ఇశ్రాయేల్

(1960 - 2012)

### ఆరంభ దినాలు

1960 ఆగస్టు 5న శ్రీ విశ్వనాథ సరిలు అనే ఉపాధ్యాయునికి, శ్రీమతి సత్యవతి అనే గృహిణికి ఒక బాలిక జన్మించింది. వారు ఆమెకు వైఢూర్యం అని నామకరణం చేశారు. సహోదరి వైఢూర్యం గారికి - మేరీ మంగ వేణు, యమునా రాణి, పుష్పరాగం, ఇందిరా నీలం అనే నలుగురు సహోదరిలు ఉన్నారు. ఈ కుటుంబమంతా ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి జిల్లాలో ఉన్న, అన్నదేవరపేటలో నివసిస్తూ ఉండేవారు.

### రక్షణ

దైవభక్తి గల ఈ తల్లిదండ్రులు తమ పిల్లలందరికీ సాధ్యమైనంత ఆధ్యాత్మిక నడవడికను అందించారు. వారు తమ పిల్లలకు బైబిల్‌ను చదవడం, వాక్యాన్ని ధ్యానించడం, తమ అవసరాల కొరకు దేవుని ప్రార్థించడాన్ని నేర్పించారు. కుటుంబం అంతా కలిసి సంఘారాధనకు క్రమం తప్పకుండా వెళ్లేవారు.

అనేకమంది క్రైస్తవుల వలె, సహోదరి వైఢూర్యం గారు కూడా క్రీస్తును వ్యక్తిగతంగా ఎరుగక నామమాత్రపు క్రైస్తవురాలిగానే ఉండేవారు. శ్రీ విశ్వనాథ సరిలు గారు తమ ఇంటిలో క్రమం తప్పకుండా ప్రార్థనా కూడికలు నిర్వహిస్తూ, అనేకమంది వాక్యోపదేశకులను ఆహ్వానిస్తూ ఉండేవారు. అటువంటి ఒక కూడికలో ఒక వాక్యోపదేశకుడు పరలోకం - నరకం గురించి ఉపదేశిస్తూ ఉండగా, ఆ వాక్యం ద్వారా వైఢూర్యం గారితో దేవుడు మాట్లాడడం జరిగింది. అప్పుడు ఆమె తన పాపాలను ఒప్పుకుని యేసుక్రీస్తును తన సొంత రక్షకునిగా అంగీకరించారు. ఆ తర్వాత ఆమె వ్యక్తిగత జీవితంలో ఎంతో మార్పు వచ్చింది. ఆమె, బైబిల్‌ని క్రమం తప్పకుండా చదువుతూ, వాక్యాన్ని ధ్యానిస్తూ, దేవునికి ఎంతో నిష్ఠతో ప్రార్థన చేసేవారు. ఆమె, స్థానిక సంఘంలోని చిన్న పిల్లల పరిచర్యలో పాల్గొంటూ, సండే స్కూల్ టీచర్‌గా పరిచర్య చేసేవారు.

### పరిచర్యలో భాగస్వామ్యం

తమ కుమార్తెలందరూ దైవ పరిచర్యలో పాల్గొనేలా వారి తండ్రి గారు వారిని ఎంతో ప్రోత్సహించేవారు. అనేకానేక పరిచర్యలలో పాల్గొనడం వారికి జీవితపు అలవాటుగా మారిపోయింది. చుట్టుపక్కల ప్రాంతాల్లో నిర్వహించే -ఆత్మీయ, పునరుజ్జీవ కుడికలకు వారు ఎంతో అత్యుత్సాహంతో హాజరయ్యేవారు. అవి వారి ఆత్మీయ ఎదుగుదల, స్థిరత్వం, ఉజ్జీవానికి ఎంతగానో ఉపయోగపడింది. సహోదరి వైఢూర్యం గారు తమ ఇంట, చుట్టుపక్కల ఇళ్లల్లో నిర్వహించే గృహదర్శన కూడికలలో, బయటి పరిచర్యా కార్యక్రమాలలో తన సాక్ష్యాన్ని పంచుకునేవారు. ఆ విధంగా ఆమె, సువార్త అందరికీ అవసరం అనే ప్రేరణనిస్తూ ఉండేవారు. ఒక మహిళ అయినప్పటికీ ఆమె ఒంటరిగా అనేక ప్రదేశాలను సందర్శిస్తూ, సువార్తను పంచేవారు. సువార్త పరిచర్యకై అనేక ద్వారాలు తెరవబడాలని ఆమె ప్రార్థిస్తూ ఉండేవారు. దేవుడు ఆమె కోరికను వివాహం ద్వారా నెరవేర్చారు.

## వైవాహిక జీవితం

శ్రీ విశ్వనాథ సరిలు గారు, తన కుమార్తె వైఢూర్యం గారికి వివాహ ప్రయత్నాలు చేస్తూ ఉండగా, ఆయనకు విజయనగరం పాస్టర్ గారు - తన స్నేహితుడు, తన కుమారుడైన శ్రీ ఇశ్రాయిల్‌కు కూడా పెళ్లి సంబంధాలు చూస్తూ తారసపడ్డారు. అప్పటికి విశ్వనాధ్ గారు ఉపాధ్యాయ వృత్తిని వదలి పాస్టర్‌గా పరిచర్య చేస్తున్నారు. ఆయన తన ఊరిలోనే ఒక సంఘాన్ని ప్రారంభించారు. శ్రీ ఇశ్రా-యెల్ గారు 1985 ఏప్రిల్ 17న సహోదరి వైఢూర్యం గారిని వివాహమాడారు. దేవుడు ఈ దంపతులను 1986 లో డ్యాని బాబు అనే బిడ్డతోను, 1988లో రేచల్ జాస్మిన్ అనే బాలికతోను ఆశీర్వదించారు. ఈ దంపతులు అత్యాసక్తితో దైవ పరిచర్య చేస్తూ, ఏదైనా మిషన్ పరిచర్యలో చేరాలని ప్రార్థిస్తూ ఉండేవారు .

## ఎఫ్ఎంపిబి పరిచర్య

ఆ సమయంలో వారికి ఎఫ్ఎంపిబి పరిచర్య గురించి తెలియడంతో, అందులో చేరుటకై దరఖాస్తు చేసుకున్నారు. 1989 ఏప్రిల్ 4న ఇంటర్వ్యూకి హాజరైన వీరు, పరిచర్యకై ఎంపిక చేయబడ్డారు. 1989 జూన్ నెలలో వీరిని సేలంలోని డానిష్ పేట నందలి బేతేల్ బైబిల్ ఇన్స్టిట్యూట్‌కు శిక్షణకై పంపడం జరిగింది. ఆ తర్వాత వీరిని గోండా భాష నేర్చుకోవటానికి పంపడం జరిగింది. ఆ తరువాత మహారాష్ట్రలోని పంధర్ కావడలో నివసించే కోలామీ తెగల మధ్య మిశ్రమ సాంస్కృతిక మిషనరీలుగా పరిచర్యకై పంపడం జరిగింది. ఆ తర్వాత వీరు జార్ఖండ్ రాష్ట్రంలోని బారాజమ్దాకు పరిచర్యకై పంపబడ్డారు. అటు తరువాత వారు ఒరిస్సా రాష్ట్రానికి వెళ్లి, అక్కడి జషీపూర్‌లో ఉంటూ, దైవ పరిచర్య చేశారు.

1992- 95 ల మధ్యకాలంలో కేంద్ర కార్యాలయంలో ఉంటూ, కార్యాలయ పరిచర్య జరిగించారు. హిందీ భాష మాట్లాడే వారి మధ్య పరిచర్య చేయాలనే కోరి క, వీరిని ఉత్తర భారతదేశంలోని మధ్యప్రదేశ్‌కు నడిపించింది. పుక్రాయన్, రూర్కె మిషను ఫీల్డుల చుట్టూ ఉన్న అనేక తెగల వారి మధ్య వీరి పరిచర్య కొనసాగింది. దేవుడు, 1998లో వీరికి ఫ్లారెన్స్ అనే మూడో బిడ్డను అనుగ్రహించారు. ఆ తర్వాత వీరికి కొల్ కొత్త మొబిలైజేషన్ పరిచర్యా పగ్గాలను అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొబిలైజేషన్ పరిచర్యలో భాగంగా వీరు 2003 నందు ఆదిలాబాద్ చేరుకున్నారు. అనేకమంది దాతల సమూహాలను, ప్రార్థన బృందాలను, మిషన్ పరిచర్యకై రేపుతూ క్రైస్తవుల మధ్య పరిచర్య చేయడమే వీరికి పెద్ద సవాలుగా మారింది.

## మలిదశ

సహోదరి వైఢూర్యం ఇశ్రాయేలు గారు షుగర్ వ్యాధితో బాధపడుతూ ఉండేవారు. దాని ప్రభావంతో ఆమె రెండు కిడ్నీలు దెబ్బతిన్నాయి. వాటికై చికిత్స తీసుకుంటున్న సమయంలో, ఆమె రెండు కాళ్ళకు సెల్లులైటిస్ వ్యాధి సోకింది. ఆ వ్యాధి కారణంగా ఆమె నడవలేకుండా ఉండవలసి రావడంతో ఆమెకు తన పనులను తాను చూసుకోవడం ఎంతో కష్టమైపోతూ ఉండేది. 2012లో వైద్య చికిత్స నిమిత్తం ఆమెను నంద్యాల క్రిస్టియన్ ఆసుపత్రి నందు చేర్చారు. అక్కడ చికిత్స వల్ల ఆరోగ్యంలో ఏమాత్రం పురోగతి లేకపోవడంతో, వారు గవం-న్మెంట్ ఆసుపత్రిని ఆశ్రయించారు. అక్కడ, ఆమె కాళ్ళకు నాలుగు శస్త్ర చికిత్సలు జరిగాయి. షుగర్ వ్యాధి, కిడ్నీ సమస్య, సెల్లులైటిస్ వంటి పలు అనారోగ్య కారణాలచేత ఆమె ఎంతో బలహీనురాలు అయిపోవడంతో, ఆమె ఆరోగ్యం రోజురోజుకూ సన్నగిల్ల సాగింది. 2012 జనవరి 14 నాటికి, వైఢూర్యం గారి ఆరోగ్యం పూర్తిగా క్షీణించింది. దానితో, 2012 జనవరి 15న ఆమె తన తుది శ్వాస విడిచారు.

రెవరెండ్ ఇశ్రాయెల్ గారు ఇప్పటికీ నంద్యాల మొబిలైజేషన్ పరిచర్యలో దైవ పరిచర్య చేస్తూనే ఉన్నారు .శ్రీ ఇశ్రాయేలు గారిని, వారి ముగ్గురు పిల్లలను మీ ప్రార్థనలలో జ్ఞాపకం చేసుకోండి.

**- రెవ. డాక్టర్.ఇ. రాజన్**



# బసౌలి సంఘ చరిత్ర

## ఉత్తర జోన్, కాన్పూర్ రీజియన్, భర్తాన ఫీల్డు

ప్రారంభం నుండి 2019 జూన్ వరకు.

రచయిత:
**శ్రీమతి. ఆగ్నస్ ఎడ్వర్డ్**



బసౌలి అనే ఈ పెద్ద గ్రామం ఉత్తరప్రదేశ్‌లోని ఔర్య జిల్లాలోని మిధున తాలూకాలో ఉంటుంది. ఈ గ్రామంలో 128 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అక్షరాస్య శాతంతో పోలిస్తే బసౌలి గ్రామ రక్షణ శాతం ఎంతో ఎక్కువ. భారత రాజ్యాంగ పంచాయతీ రాజ్ చట్ట ప్రకారం బసౌలి గ్రామం ప్రజలచే ఎన్నుకోబడిన సర్పంచ్ (గ్రామ పెద్ద) అధికారం కింద ఉంటుంది. ఈ గ్రామంలో అత్యధిక శాతం మంది జనాభా షెడ్యూల్ కులాలకు చెందినవారు. ఈ గ్రామ జనాభాలోని 2165 మంది వ్యవసాయం, ఇతర పని పాటల్లో నిమగ్నమై ఉంటారు.

### ప్రారంభ పరిచర్య

1990లో, ఝిన్‌ఝూక్ మిషన్ ఫీల్డు పరిచర్యకై తెరవబడింది. అక్కడికి వెళ్లిన మొట్టమొదటి పథనిర్దేశక మిషనరీ శ్రీ జె. జాకబ్ గారు. కొన్ని నెలల తర్వాత, శ్రీ రమేష్ క్రిస్టియన్ గారు వారికి పరిచర్యలో తోడయ్యారు. 2013లో, శ్రీ అమీర్ కాంత్ దిగల్ గారు తన కుటుంబంతో ఝిన్‌ఝూక్ మిషనరీగా పరిచర్య చేస్తున్న సమయంలో బసౌలి సంఘం స్థాపించబడింది. బసౌలి గ్రామంలో మొట్టమొదటి విశ్వాసులు- కీర్తిశేషులు శ్రీ తుల్సీరామ్ గారు, ఆయన భార్యయైన శ్రీమతి మోర్ శ్రీ గారు మరియు వారి పిల్లలు.

**శ్రీమతి మోర్ శ్రీ గారి సాక్ష్యం- ఆమె మాటలలో...**



“మోర్ శ్రీ అనే నేను బసౌలి గ్రామస్థురాలను. నేను తరచుగా అనారోగ్యం పాలయ్యేదానను. స్వస్థత కొరకు చాలా ధనాన్ని వెచ్చించినా ఏమాత్రం ఉప-యోగం ఉండేది కాదు. ఒకరోజు, మా బంధువులు మా ఇంటికి రావడం జరిగింది. నా భర్త గారైన కీర్తిశేషులు. శ్రీ తుల్సీరామ్ గారు నా అనారోగ్యం గురించి వారికి తెలియజేశారు. అప్పటికే మా బంధువులు యేసుక్రీస్తును అంగీకరించి, తులసీపూర్ సంఘానికి హాజరవుతూ ఉన్నారు.

వారు మమ్మల్ని కూడా తులసీపూర్ ఆరాధనకు రమ్మని ఆహ్వానించారు. దానితో మేము అక్కడికి బయలుదేరాం. మార్గమధ్యంలో మాకు అనేక ఆటంకాలు ఎదురయ్యాయి. అనుకోకుండా ఒక పాము మా మార్గానికి అడ్డుగా వచ్చింది. మరి కొంత సమయానికి మార్గమధ్యంలో మంటలు ఎగసిపడ్డాయి. ఇంటికి వెళ్లిపోదాము అని మేము చాలా సార్లు అనుకున్నాము. అయితే, దేవుని కృప వలన తులసీపూర్ చేరుకున్నాం. అక్కడ మా కొరకు చేసిన ప్రార్థన ద్వారా నేను పూర్తి స్వస్థత పొందాను. దేవునికి స్తోత్రం. తులసీపూర్ గ్రామంలో, స్వతంత్ర సంఘ కాపరియైన శ్రీ అరుణ్ కుమార్ గారు ఆరాధనను నిర్వహిస్తూ ఉండేవారు. తుల్సీరామ్ కుటుంబం ద్వారా బసోలి గ్రామంలోని అనేకమంది క్రీస్తును అంగీకరించి, తులసిపూర్ ఆరాధనకు వస్తూ ఉండేవారు.

ఆ విధంగా క్రీస్తు అంగీకరించిన కొంతమంది సాక్ష్యాలు కింద ఇవ్వబడ్డాయి.

### శ్రీ ధరమ్ లాల్ గారి సాక్ష్యం



ధరమ్ లాల్ అనే నేను, బసోలి గ్రామస్థుడను. నేను యేసుక్రీస్తు గురించి రేడియో ద్వారా విని ఉన్నాను. నేను నా విశ్వాసాన్ని యేసుక్రీస్తు పై ఉంచినా, నాకు ఆయన గురించి పెద్దగా అవగాహన లేదు. నా హృదయాంతరాలలో నిజమైన దేవుడు గురించి తెలుసుకోవాలనే కోరికను కలిగి ఉండేవాడిని. నా తోటి గ్రామస్థులైన శ్రీ తులసి రామ్, శ్రీ కమల్ కిషోర్ గార్లు అప్పటికే విశ్వాసులు. వారు నాకు యేసుక్రీస్తు గురించి తెలియజేశారు. వారు నన్ను తులసీపూర్ ఆరాధనకు రమ్మని ఆహ్వానించారు. రెండు వారాలపాటు నేను ఆరాధనకు ఏదో ఒక కారణంగా వెళ్లలేకపోయాను. ఎట్టి పరిస్థితుల్లో ఆరాధనకు వెళ్లాలి అని మూడవ వారం నిర్ణయించుకున్నాను. ఆ ముందటి రోజే నా కాలుకు తీవ్రమైన గాయమైంది. అయినా నేను ఆరాధనకు వెళ్లాలనే నిర్ణయం తీసుకున్నాను. తీవ్రమైన నొప్పిని సహిస్తూ నేను నా సైకిల్ పైన తులసీపూర్ ఆరాధనకు వెళ్లాను. ఆరాధనా సమయంలో, దురాత్మబారిన పడిన ఒక స్త్రీని కూర్చున్న స్థితిలో తీసుకొని వచ్చారు. ఆమె ఏ మాత్రం నడుము వాల్చలేని పరిస్థితిలో ఉన్నది. ప్రార్థనానంతరం ఆమె ఎంతో సంతోషంగా ఇంటికి వెళ్లిపోయింది. ఈ సంఘటన నాకు ఎంతో దిగ్భ్రాంతిని కలగజేసింది. అప్పుడు నేను, యేసే నిజమైన దేవుడు అని అర్థం చేసుకున్నాను. 2012లో తులసీపూర్ సంఘంలో చేరాను.

### శ్రీ ప్రతాప్ సింగ్ గారి సాక్ష్యం



ప్రతాప్ సింగ్ అనే నేను బసోలి గ్రామస్థుడను. శ్రీ తులసీరామ్ గారు, శ్రీ కమల్ కిషోర్ గారు మా గ్రామంలోని విశ్వాసులే. వారు తులసీపూర్ సంఘ ఆరాధనకు హాజరవుతూ ఉండేవారు. నా కుమార్తె కూడా వారితో కలిసి అక్కడికి వెళ్లి యేసుక్రీస్తును తన సొంత రక్షకునిగా అంగీకరించింది. ఒకరోజు ఆమె నన్ను తులసీపూర్‌కు రమ్మని కోరింది. దానితో నేను కూడా అక్కడికి వెళ్లాను. అక్కడ, నేను యేసుక్రీస్తుయే నిజమైన దేవుడు అని తెలుసుకున్నాను. బైబిల్‌లోని వచనాల ద్వారా యేసుక్రీస్తే నిజమైన

దేవుడని తెలుసుకొని ఆయనను నా సొంత రక్షకునిగా అంగీకరించాను. కొంతకాలం తర్వాత మా తోటి గ్రామస్థులతో పాటు సంఘంలో చేరాను. నాకు ఒక పక్కా ఇల్లు అంటూ ఏమీ లేదు. దేవుడు నాకు ఒక్క పక్కా ఇంటిని ఇవ్వాలని కోరుతూ ప్రార్థించేవాడిని. దేవుడు నా ప్రార్థన విని, నాకు నాలుగు గదుల పక్కా ఇంటిని అనుగ్రహించారు. మా బంధుమిత్రులలో ఎవరికి ఏమైనా సమ-స్యలు ఉంటే నేను వారి కొరకు యేసుక్రీస్తు వారి నామములో ప్రార్థించేవాడిని. దేవుడు నా ప్రార్థనలు విని వారి సమస్యలను తీర్చేవారు. నా ద్వారా బుధునా ప్రాంతంలోని, నా బంధుమిత్రులలో దాదాపు పది మంది యేసుక్రీస్తును తమ సొంత రక్షకునిగా అంగీకరించారు.

**శ్రీమతి దయవంతి**



శ్రీమతి దయవంతి కూడా బసౌలి గ్రామస్తురాలే. ఆమె శ్రీ తులసీరామ్ గారి కుటుంబం ద్వారా యేసుక్రీస్తు గురించి తెలుసుకుంది. ఆమె కుమార్తె దురాత్మ బారినపడి ఉండటంతో, కుటుంబమంతా ఎంతో ఇబ్బంది పడుతూ ఉండేది. శ్రీమతి దయవంతి, తన కుమార్తెతో కలసి తులసిపూర్ ఆరాధనకు వెళ్లేవారు. అక్కడ వారు, 2012లో యేసుక్రీస్తును అంగీకరించి సంఘంలో చేరారు. ఆ తర్వాత కూడా వారికి దురాత్మ వలన ఇబ్బందులు ఆగలేదు. చివరికి 2018లో ఆమె కుమార్తె కన్నుమూశారు. దానితో దయవంతి గారి విశ్వాసం కొంత సడలింది. రెండు నెలల అనంతరం ఆమె తిరిగి ఆరాధనకు రావడం ప్రారంభించారు. ఇప్పుడు ఆమె మరింత స్థిరంగా విశ్వాసంలో నిలబడి ఉన్నారు. తాను జీవించినా, మరణించినా యేసే ఇక తనకు సర్వస్వమని కన్నీటితో తెలియజేశారు దయవంతి గారు. సంఘ కార్యక్రమాలు అన్నిటిలో ఆమె ఎంతో చురుకుగా పాల్గొంటున్నారు.

2012వ సంవత్సరం వరకు శ్రీ తులసి రామ్ గారి కుటుంబం, శ్రీ ప్రతాప్ సింగ్ గారి కుటుంబం, శ్రీ గన్సీరామ్ గారి కుటుంబం, శ్రీ ధరమ్ లాల్ గారి కుటుంబం, శ్రీమతి దయవంతి గారి కుటుంబం, మరికొన్ని కుటుంబాలతో కలిసి స్వతంత్ర సంఘ కాపరియైన శ్రీ అరుణ్ కుమార్ గారి ద్వారా నిర్వహించబడే తులసీపూర్ సంఘానికి హాజర-య్యేవారు. బసౌలీకి తులసిపూర్‌కు మధ్య 20 కిలోమీటర్ల దూరం ఉండటంతో, శ్రీ అరుణ్ కుమార్ గారు ఈ విశ్వాసులను దర్శించడం మానుకున్నారు. ఎఫ్ఎంపిబి స్థానిక సువార్తికుడైన శ్రీ సునీల్ కుమార్ గారు అచల్డ సబ్ సెంటర్లో పరిచర్య చేస్తూ ఉండేవారు. అచల్డా, బసౌలీకి కేవలం 3 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. దాంతో బసౌలి విశ్వాసులు- శ్రీ కమల్ కిషోర్ గారు, స్థానిక సువార్తకుడైన శ్రీ సునీల్ కుమార్ గార్లను 2013లో కలవడం జరిగింది. ప్రారంభంలో స్వతంత్ర పాస్టర్ నుండి కొంత అవరోధాలు ఎదురైనప్పటికీ, విశ్వాసులు ఎఫ్ఎంపిబితోనే కలిసి ముందుకు నడిచారు.

### సంఘ ఎదుగుదల- అభివృద్ధి

2013 లో, స్థానిక సువార్తకుడైన శ్రీ సునీల్ కుమార్ గారు బసౌలి గ్రామంలోని శ్రీ తులసీరామ్ గారి ఇంటి వద్దనే ఆరాధనను ప్రారంభించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి అనేకమంది ఈ ఆరాధనకు హాజరయ్యేవారు. బసౌలి సంఘంలో

జరిగే అనేక అద్భుతాలు ద్వారా సంఘం దిన దినాభివృద్ధి చెందింది.

## సంఘ స్థలం

మొదటిలో, సంఘమంతా శ్రీ తుల్సీరామ్ గారి ఇంటి వద్దనే ఆరాధనకై చేరేవారు. సంఘ సభ్యులు సంఖ్య పెరుగుతూ ఉండటంతో ఆ స్థలం వారికి ఇరుకైపోయింది. దానితో శ్రీ తుల్సీరామ్ గారు తాముంటున్న ఇంటిలోని సగభాగాన్ని సంఘం కొరకు విరాళంగా ఇచ్చారు. ఆ స్థలం 18 x 45 అడుగుల విస్తీర్ణం కలది.

## చర్చి నిర్మాణం

బసోలీ లోని "క్రైస్ట్ చర్చి" నిర్మాణం, అక్కడి మొట్టమొదటి విశ్వాసి శ్రీ తుల్సీరామ్ గారు, అక్కడ పరిచర్య చేసిన శ్రీ క్లెమెంట్ బకియా రాజా గారి ఆధ్వర్యంలో ప్రారంభించబడింది. ఈ చర్చి శంకుస్థాపనను కోయంబత్తూరు వాస్తవ్యులైన శ్రీ డేవిడ్ గారు 29. 11. 2014న శంకుస్థాపనా రాయి వేసి ప్రారంభించారు. ఈ పక్కా చర్చి నిర్మాణానికి ఎటువంటి వ్యతిరేకతలు ఎదురవ్వలేదు. చర్చి వైశాల్యం 18x45. తిరుచ్చి వాస్తవ్యులైన శ్రీ పకియా రాజ్ గారు ఈ చర్చికి దాతలు. ఈ చర్చిని 10.5.2015లో శ్రీ పకియ రాజ్ గారు దైవ మహిమార్థం ప్రతిష్టించడం జరిగింది.

## సంఘ కార్యక్రమాలు- ఇతర వివరాలు

బసోలి సంఘంలో-

శ్రీ అమిర్ కాంత్ దిగల్ గారు, శ్రీ. క్లెమేంట్ బకియా రాజా గారు, శ్రీ సురేష్ మాల్టో గార్లు వారి వారి కుటుంబాలతో కలిసి మిషనరీలుగా పనిచేశారు.

## బల్లారాధన

ఈ సంఘంలో ప్రతినెలా మొదటి ఆదివారం నాడు బల్లారాధన నిర్వహించబడుతుంది. స్థానిక సువార్తికుడు ఈ పరిశుద్ధ బల్లారాధనను నిర్వహిస్తారు.

## అవుట్ రీచ్

స్థానిక సువార్తికునితో కలిసి విశ్వాసులందరూ చుట్టుపక్కల గ్రామాలలో అవుట్ రీచ్ పరిచర్యను చేస్తారు. వారు తమ తమ సాక్ష్యాలను అందరితో పంచుకుంటారు. బసోలి సంఘవిశ్వాసుల ద్వారా- సోనీ అడ్డా, ఉజ్జయిన్ అపూర్వ, మొదలైన గ్రామాలలో సువార్త పరిచర్య జరిగింది.

## చిరు సమూహాలు

బసోలి సంఘ ఆధ్వర్యంలో 5 చిరు సమూహాలు నిర్వహించబడుతూ ఉన్నాయి. ఇవి -సునౌలి, భూపాల్పూర్, భగల్పూర్, ఉజ్జయిన్ అపూర్వ, మలౌసి గ్రామాల్లో ఉన్నాయి.

## సంఘ సభ్యుల హాజరు

బసోలి సంఘ ఆదివారపు ఆరాధనకు 60 నుండి 70 మంది హాజరవుతారు. స్థానిక సువార్తికుడు ఈ సంఘ ఆరాధనను నడిపిస్తారు.

## సంఘ సంఖ్య- వెనుకకు జారిపోవుట

బసోలి సంఘ మొత్తం సంఘ సభ్యుల సంఖ్య 96. వెనుతిరిగి జారిపోయిన వారు ఎవ్వరూ లేరు. సంఘానికి హాజరయ్యే 96 మంది విశ్వాసుల ఎతోపాటు, తులసీపూర్‌లో రక్షించబడిన పాత విశ్వాసులు కూడా ఎఫ్ఎంపిఐ పరిచర్యలో చేరారు.

## దేవునికి స్తోత్రం

- ఎన్నో కఠిన పరిస్థితులను ఎదుర్కొని, దేవుని చెంతకు ఎంతోమందిని నడిపించిన మిషనరీలను బట్టి.
- అనేకమందికి సువార్తను అందిస్తున్న విశ్వాసులను బట్టి.

# పథ నిర్దేశకులు



# నెహెమ్యా గోరే

**నా మారుమనస్సు పిచ్చితనమయితే, పిచ్చితనం వర్ధిల్లాలి!**

బ్రిటిష్ వారి పాలనలో, భారతదేశంలో ఉన్న ఉన్నత కులాల వారు పొందిన అనేక ప్రయోజనాలలో అక్షరాస్యత గలవారు పొందిన ప్రయోజనాలు అత్యున్నతమైనవి. అందులో కొందరికి, వారు క్రైస్తవ్యంలోనికి రావడం ఒక ప్రయోజనమయితే, మరికొందరికి ఐరోపా మిషనరీలు క్రైస్తవ సిద్ధాంతాలను సంస్కృతంలో చర్చించడం ఎంతో ప్రాముఖ్యమైపోయింది. ఎప్పుడైతే భాషలను బైబిల్ అనువాదం, డిక్షనరీల కొరకు నూతనీకరించటం జరిగిందో అప్పుడు విపరీతమైన మతాంతరీకరణ సాధ్యపడింది. తద్వారా భారతదేశంలోని క్రైస్తవ సాహిత్యంలోని ఆదిమ వేదాంత తత్వాలు సైతం బహిర్గతం అయ్యాయి. అటువంటి బృంద తాత్వికులలో నెహెమ్యా గోరే గారు సుప్రసిద్ధులు. వారణాసిలోని సాంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన నీలకంఠ గోరే గారు, హిందూ శాస్త్ర సంబంధిత విషయాలలో మంచి దిట్ట. వారణాసిలో, రాను రానూ అత్యధిక చురుకుగా తిరుగుతున్న మిషనరీలను తరిమివేయాలనీ, తద్వారా తన వలె దైవభక్తి ఉన్నవారికి-తన విశ్వాస ఆచారాల ప్రదర్శనతో ప్రేరణనను ఇవ్వాలనే కంకణం కట్టుకున్నారు గోరే గారు. మిషనరీలతో ఎంతో చాకచక్యంగా తర్కించి, వారిపై పైచేయి సాధించాలనే ఉద్దేశంతో ఆయన బైబిల్‌ను చదవడం మొదలుపెట్టారు. వాదనలలో గెలవడం కోసమే ఆయన బైబిల్‌ను చదివినప్పటికీ, జీవం గల దైవ వాక్యం ఆయనలో పనిచేయడం మొదలుపెట్టింది. ఒకరోజు ఆయన బైబిల్ చదువుతూ ఉండగా, ప్రభువైన యేసు ఇచ్చిన కొండపై ప్రసంగం ఆయన హృదయాన్ని ఎంతో లోతుగా స్పృశించింది.

అత్యద్భుతమైన ఆ తీవ్ర తాకిడి నుండి తప్పించుకోవడానికి ఆయన హృదయం ఎంతో పెనుగులాడినప్పటికీ, చివరికి యేసుక్రీస్తుకు తను అప్పగించుకొనక తప్పలేదు. జౌన్‌పూర్ నందు 1848 మార్చి 14న బాప్తిస్మం తీసుకునే సమయంలో ఆయన తన పేరును నెహెమ్యాగా మార్చుకున్నారు. వారణాసికి తిరిగి వచ్చి నెహెమ్యాగా మారిన నీలకంఠ గోరే గారు, 23 సంవత్సరాల చిన్న వయస్సులోనే సామాజికంగా మరణించినప్పటికీ, పరిశుద్ధాత్మ శక్తితో ఆత్మీయ పునరుత్థానాన్ని చవి చూశారు. సమాజంలోని విభిన్న వర్గాల నుండి ఆయనకు బెదిరింపులు, అవమానాలు, ఛీత్కరింపులు ఎదురయ్యాయి. అయినా ఆయన విశ్వాసంలో స్థిరంగా నిలబడ్డారు. తన మారుమనస్సు గురించి తెలియజేస్తూ-" క్రైస్తవునిగా జీవించడం అంటే తినడం, తాగడం మాత్రమే కాదు; ఏకైక దేవుణ్ణి ఆత్మతో, అణకువతో ఆరాధించడం కూడా", అని తన విమర్శనాత్మక సంపాదకీయంలో సమాధానం ఇచ్చారు.

తనను మిషనరీలు మతభ్రష్టం చేశారు అన్నవారికి, తాను సమాజం నుండి పొందిన అవమాన భారాన్ని ఎంతో జాగ్రత్తతో కూడిన ఉదాసీనసహిత –" నా మారు మనస్సు పిచ్చితనమయితే, పిచ్చితనము వర్ధిల్లాలి" అనే మాటను సమాధానంగా ఇచ్చారు. మొదటిలో, తన సాక్ష్యాన్ని బహిరంగంగా పంచుకోవడానికి సిగ్గుపడిన ఆయన, పరిశుద్ధాత్మ దేవుని సహాయం, సిలువలోని అత్యద్భుత శక్తి ద్వారా దానిని ధైర్యంగా పంచుకోవడాన్ని నేర్చుకున్నారు. ఆయన తన పరిచర్యను పేదవారికి సువార్తను ప్రకటించే అత్యల్ప, అణకువ స్థాయిల నుండి చేస్తూ, తన పరిచర్యా జీవితాన్ని జీవించడం మొదలుపెట్టారు. ఆయన బైబిల్ సత్యాలను ప్రజలకు ఎంతో స్పష్టంగా, ప్రభావవంతంగా బోధించేవారు. ఆయన సువార్తీకరణ విధానం ప్రజలకు ఎంతగానో నచ్చేది. గోరే గారి కవితాత్మక సామర్థ్యం, క్రైస్తవ – పూర్వ క్రైస్తవ ఆత్మీయ దృక్కోణాల రెండింటినీ

ఎంతో అద్భుతంగా ఏకీకరణ చేయగలవనీ, అవి ఆయన క్రైస్తవ వారసత్వానికి ముందు జీవించిన నాటి వైభవాన్ని, మారుమనస్సు పొందిన తరువాతి వైభవాన్నీ తెలియజేస్తా-యని, మరాఠా క్రైస్తవులు చెప్తూ ఉంటారు.

గోరే గారు, తన క్రీస్తు రక్షణ క్షమాపణా వాదంలో, శూన్యవాద సృష్టి సిద్ధాంతం - ఎంతో వైరుద్ధమైనది, ముఖ్యమైనది అని తెలియజేస్తారు. క్రైస్తవేతర సాహిత్యాలలో, ఈ ప్రపంచం నిత్యత్వం నుండి ఉన్నదనీ, దానికి అంత్యమైన కారకం కూడా ఉన్నదని తెలియజేస్తాయి. అటువంటి పక్షంలో ఆ రెండు సిద్ధాంతాలు- దేవుడు సర్వాంతర్యామి అనే అంశాన్ని అర్థమయ్యేలా తెలియజేయడం లేదని గోరే గారికి అర్థమైంది. దేవుడు, శూన్యం నుండి సమస్తాన్నీ సృష్టించాడనీ, ఆయనే సర్వసార్వభౌమాధికారి అని బైబిల్ మాత్రమే తెలియజేయడాన్ని, గోరే గారు గమనించారు. ఈ విశ్వమంతా -భ్రాంతి/ మాయ అయినప్పుడు, దేవుని శక్తి, అధికారం ఎంతో అవాస్తవికమైనవి. ఈ విశ్వమంతా మాయా సదృశ్యం, అదే సమయంలో- విశ్వమంతా పరబ్రహ్మస్వరూపం, అనే క్రైస్తవేతర సిద్ధాంత వాదన ఎంతో సత్య దూరమని ఆయన అన్నారు. కాబట్టి, ఆలోచనాపరులంతా ఈ తర్కదూరమైన సిద్ధాంతాన్ని త్రోసివేయాలని ఆయన వాదించారు.

గోరే గారి రక్షణ సిద్ధాంతం కూడా ఎంతో సాంప్రదాయక శుద్ధత్వంతో నిండి ఉంటుంది. ఆయన ప్రకారం- పాపం యొక్క అపారమైన శక్తి, దైవ ఉగ్రత నుండి మానవుడు బయటపడాలంటే దేవుని కృప ద్వారా, క్రీస్తు మరణం ద్వారా, సరైన విశ్వాసం వలన మాత్రమే సాధ్యపడుతుంది, అదే రక్షణ. దైవ కుమారుడైన యేసుక్రీస్తు, గొర్రె పిల్ల వలె మన స్థానాన్ని భర్తీ చేస్తూ, ఒకే ఒక్కసారిగా మనందరి స్థానం తీసుకుని, బలి అయ్యారు. క్రీస్తు మరణం ద్వారా మాత్రమే, మనమందరం- సంఘంగా దైవ లక్షణాలలో పాల ఎపంపులు పొందడానికి సిద్ధం చేయబడ్డాం. ఇది ఆయన పూర్వం పాటించిన సాంప్రదాయ ఆత్మలో ఐక్యమయ్యే సిద్ధాంతానికి భిన్నమైనది. మానవుని పాపం లేక దేవుని పరిశుద్ధతా స్వభావాలను నిజంగా అర్థం చేసుకున్నప్పుడు, ఇంతటి తాదాత్మీకరణ సాధ్యమా? అని ఆయన ఎంతో ధైర్యంగా ప్రశ్నించారు.

బైబిల్ తెలియజేసిన నిత్య నరక శిక్ష గురించిన వాదనను ఆయన ఎంతగానో సమర్థించారు. ఎందుకంటే, పాపం ఎంతో అనైతికమైన దుష్క్రియ అని, అది సత్యరహితమైనది అయినప్పుడు ధర్మ కార్యాలు నైతికంగా మంచివి అవ్వడానికి వీలు లేదు అని ఆయన పదేపదే తెలి-యజేశారు. దుష్కర్మకార్యాలు, గుణాత్మక కార్యాలు అనేవే లేనప్పుడు, మతానికి/ధర్మానికి ఆధారమే లేదని అన్నారు. ఈ త్రిపాదతర్క వాదనను అంగీకరించినప్పుడు, మతం/ధర్మం అనేవి ఉండవు. సత్కార్యాలకు బహుమతి, దుష్కార్యాలకు శిక్ష ఉండటం సత్యమనే విషయం, మానవులకు సహజంగానే అబ్బుతుంది అని ఆయన అభిప్రాయపడ్డారు. సత్కార్యాలు చేస్తూ నైతికంగా మరింత ఉన్నత స్థాయికి చేరుకోవడం సాధ్యమైనప్పుడు-దుష్కారాలు చేస్తూ మరింత పతనమైన స్థాయికి చేరటం కూడా సాధ్యమేనని అన్నారు. అలా పతనమైన వ్యక్తిని క్షమించడం దేవునికి న్యాయపరంగా సాధ్యపడదని, అటువంటప్పుడు అతనిని నిత్య నరకాగ్నికి వదిలివేయటం దేవునికి తప్పదని తెలియజేశారు.

తన జీవితాన్ని తరచి చూచుకొని, దేవుని శక్తిని, పాపుల పట్ల దేవునికి ఉన్న అపారమైన ప్రేమ, కృపలను తెల ఎసుకున్న ఫాదర్ గోరే గారు, భారమైన హృదయంతో సువార్తను అందిస్తూ అనేక ప్రదేశాలకు ప్రయాణించారు. క్రైస్తవ్యంలో సుప్రసిద్ధ వ్యక్తులైన - ఔరంగాబాద్ సీఎంఎ-స్‌కు చెందిన రెవ. రణతోజి నవరోజి గారు, సతారాకు చెందిన రెవ. ఖాసిం భాయ్ గారు, శ్రీ షాహుదాజీ కుకాడే గార్లు వీరిలో ప్రముఖులు. గోరే గారు వీరితో పాటు తన భార్యను, తన సహోదరుని, గొప్ప పండితురాలిగా పేరు పొందిన రమాబాయి గారిని కూడా రక్షణలోనికి నడిపించారు. ఒకానొక సమయంలో రమాబాయి గారు క్రైస్తవ్యాన్ని విడనాడాలని నిర్ణయించుకున్నది. ఆ సమ-యంలో అనుకోకుండా ఆమెకు ఫాదర్ గోరే గారి నుండి ఒక ఉత్తరం అందింది. ఆ ఉత్తరం ద్వారా క్రైస్తవ్యంపై ఉన్న అనేక ప్రశ్నలకు సమాధానాలు పొందడంతో, దాని ఆధారంగా మాత్రమే ఆమె యేసుక్రీస్తును తన సొంత రక్షకునిగా అంగీకరించారు. దీని గురించి మాట్లాడుతూ ఆమె, ఫాదర్ గోరే గారు తప్ప మరెవ్వరూ తన మనస్సును మార్చలేకపోయేవారు అని అన్నారు. దేవుడు ఆ విధంగా, గత శతాబ్దంలో భారత క్రైస్తవ ప్రపంచంలోనే అతి గొప్ప స్త్రీయైన పండిత రమాబాయి గారి రక్షణలో గోరే గారి ని ఒక పాత్రగా వాడుకున్నారు. దేవుడు గోరే గారిని వాడుకున్నట్లు, మనలను కూడా వినయపూర్వకమైన పాత్రలుగా వాడుకుంటూ, తన మహిమార్థం అనేకమందిని రక్షించుకోవాలని కోరుకుందాం!

**- సహో. డేవిడ్ బెన్ని.**

# మహిమా ప్రవేశం

## ఘన. రెవ. పి.ఓ. నినన్



రెవ. పి. ఓ. నినన్ గారు, సిఎస్ఐ – మధ్య కేరళ డయోసిస్‌కు సీనియర్ ప్రెస్‌బైటర్‌గా ఎంతో కాలం పరిచర్య చేశారు. ఎఫ్ఎంపిఐ కేరళ రాష్ట్ర కౌన్సిల్ ఛైర్మన్‌గా 25 సంవత్సరాల పాటు పనిచేశారు. ఆ సమయంలో, ఎఫ్ఎంపిఐని బలపరుస్తూ- భవిష్యత్తు పరిచర్యకు ఉన్న అడ్డంకులను తొలగిస్తూ, అవసరమైన కౌన్సిల్‌ను ప్రార్థనాపూర్వకంగా బలపరిచారు. నినన్ గారు, 1934 మార్చి నెలలో శ్రీ పి. వి. ఒమ్మెన్ – శ్రీమతి మరియమ్మ ఒమ్మెన్ గార్లకు, పత్తనంతిట్టలోని మల్లపల్లి లో నివసించే 'పనవేలి' కుటుంబంలో జన్మించారు. వీరు తన వేదాంత విద్య- యుబిఎస్‌ను బెంగళూరులోను, యుటిసీను అమెరికాలోని సదరన్ బాప్టిస్ట్ విశ్వవిద్యాలయంలోనూ పూర్తి చేశారు. శ్రీ నినన్ గారు, శ్రీమతి నాన్సీ గారిని వివాహమాడారు. ఆ తర్వాత సిఎస్ఐ మధ్య కేరళ డయాసిస్‌లోని వివిధ సంఘాల యందు పరిచర్య చేశారు. మిషనరీగా పిలవు అందుకున్న తర్వాత, ఆయన తన పరిచర్యను పరక్కల్ మిషన్ ఫీల్డ్‌లో ప్రారంభించారు. తీవ్రమైన ఎండ, వడగాల్పులకు చనిపోయిన తన చిన్న కుమార్తె జ్ఞాపకార్థం, ఆయన ముగలాప్పల్లిలో ఒక పాఠశాలను నిర్మించారు. వీరి భార్య గారు ఒక హోమియోపతి ఆసుపత్రిని స్థాపించారు. వారు, మిషనరీలు- వారి పరిచర్యల పట్ల అపారమైన గౌరవం కలిగి ఉండేవారు. కేరళ రాష్ట్ర ఎఫ్ఎంపిఐ కౌన్సిల్ చైర్మన్‌గా పనిచేస్తున్న కాలంలో, ఆయన అక్కడి మిషనరీలందరి వివరాలను సేకరించి, వారి కొరకు ప్రార్థిస్తూ, ఇతరులు కూడా వారికై ప్రార్థించేలా ప్రోత్సహించేవారు. ఆయన తన వ్యక్తిగత మిషనరీ పరిచర్యతో పాటు, ఎఫ్ఎంపిఐ వంటి ఇతర మిషనరీ సంస్థలకు సహాయ సహకారాలు అందించమని ప్రోత్సహించేవారు. మా ప్రియమైన' అచ్చన్‌ను బట్టి, ఆయన చూపిన ప్రేమను బట్టి మేము దేవుని ఎంతగానో స్తుతిస్తున్నాం. ఆయన తన పిల్లలందరినీ మిషనరీ స్ఫూర్తితో పెంచి పెద్ద చేశారు. వారందరూ వారి వారి వృత్తి పరిధిలో క్రైస్తవ సాక్ష్యాన్ని కలిగి పని చేస్తున్నారు. నెల రోజుల పాటు మెదడు పోటుకై చికిత్స తీసుకుంటూ ఉన్న 'అచ్చన్', జులై 29 ఉదయం 4:30 కు ప్రభువు నందు నిద్రించారు. వారి కుటుంబం అంతటినీ మన ప్రార్థనలో జ్ఞాపకం చేసుకుందాం!

## తక్షణ, చిరు ప్రార్థన!

గుజరాత్ రాష్ట్రంలోని మోటాపండ ఫీల్డ్‌కు చెందిన వరోలి గ్రామంలో జమ్ముభాయ్ అనే విశ్వాసి నివసిస్తున్నాడు.ఈ వర్షాకాల సమయంలో, ఒకరోజు అతను తన ఇంటి గోడపై ఉన్న కరెంటు వైర్‌ను అనుకోకుండా ముట్టుకోవటం జరిగింది. అతనికి షాక్ తగలగా అతను గట్టిగా, "ప్రభువా కాపాడు" అని కేక వేశాడు. అతని కేకలు విన్న అతని భార్య అతనికి సహాయం చేయడానికి రాగా- అతను ఆమెను నిరోధిస్తూ, తనను కాపాడడానికి చుట్టుపక్కల వారిని పిలవమని అరిచాడు. చుట్టుపక్కల వారు వచ్చి అతడిని ఎండు కట్టెలు పెట్టి దూరంగా నెట్టి వేశారు. అతని నాలుగు వేళ్ళు అయితే తీవ్రంగా కాలి పోయాయి. దేవుడు అతని అతి చిన్న ప్రార్థనను విని అతని ప్రాణాలను కాపాడారు. దేవునికి స్తోత్రం.

# PLENTIFUL HARVEST

## 50 years of FMPB history in nutshell




- A good hand book, highlighting the mile stones events of God's faithfulness in the History of Missions in India through FMPB in the 21st century.
- It's about the origin of FMPB, its founding leaders and members, Church growth in India and so on.
- It's a rare compilation consisting of 160 pages, to be proudly owned by all the mission minded Christians as a treasure.
- Glorify God and be blessed by reading this book about the mighty deeds of God in the History of Missions in India.
- Donation Rs. 30/- only [Only limited copies are available].

## PLEASE VISIT OUR WEBSITE FOR MORE INFORMATION

www.fmpb.co.in



**1 సెప్టెంబర్**
**గురువారం**

**పుట్టిన రోజు**
విన్సెంట్ ప్రేమ్‌రాజ్, వుంగ్‌తియాన్‌హోయ్

# హిమాచల్ ప్రదేశ్

## అన్ని

### గిన్ సామ్ చింగ్ &హోయ్ కిమ్, శంకర్ & రూత్ మేరి

4 గ్రామాలకు కొత్తగా సువార్త. 20 కొత్త నిబంధనలను, 4 సంపూర్ణ బైబిళ్లను పంచాం. ఖేకర్‌లో వెనుతిరిగిన విశ్వాసులు ఆరాధనకు తిరిగి వస్తున్నారు. విబిఎస్ శిక్షణా కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

వెనుతిరిగిన విశ్వాసులందరి పునరుజ్జీవం కొరకు. ఈ సంవత్సరంలో, 75 ఆత్మల ను రక్షించగలగాలి అనే ఉద్దేశాన్ని దేవుడు సఫలపరచుటకు. ఛువాయి, దలష్ గ్రామాలు సువార్తకై తెరవబడుటకు. దురాత్మలబారి నుండి సుశీల, కన్చంద్‌ల విడుదల కొరకు. వెన్నెముక సమస్య నుండి ధరందాస్‌కు, గర్భాశయ క్యాన్సర్ నుండి సుఖమ్‌లకు స్వస్థతలు కలుగుటకు.

## రొహ్రు

### జాన్సన్ శంకర్ &జెబరాణి

7 గురు వ్యక్తులు క్రీస్తును అంగీకరించుటలో దైవ కృప. 5 క్రొత్త నిబంధనలను పంచాం. 22 సత్సంగ్‌లను, 2 ఔట్రీచ్ కార్యక్రమాల ను నిర్వహించాం. మన స్థానిక సువా ర్తికుని కుమారుడైన రితిక్‌కు ముక్కు నుండి నిరంతరం కారుతున్న రక్తస్రావం నుండి స్వస్థత. యాక్సిడెంట్‌కు గురైన రాహుల్‌కు ప్రాణాపాయం నుండి దైవకాపుదల. అధిక షుగర్ స్థాయిలతో ఐసీయూలో చేరిన పవిత్రకు, ప్రార్థన ద్వారా స్వస్థత కలిగింది.

నిర్వహించబోతున్న ఉపవాస ప్రార్థన, పిల్లల, యవ్వనస్థుల కార్యక్రమాల కొరకు. "క్రైస్తవ విశ్వాసం వలన మాత్రమే- భర్త మృతి , ఎద్దు-కోళ్లను కోల్పోతున్నావు" అని అవహేళనకు గురి అవుతున్న ఉజిలీదేవి, క్రీస్తులో స్థిరంగా నిలబడుటకు. మోకాళ్ళలో నరాల సమస్యతో బాధపడుతున్న గుపాజీ దేవి, కంటి వ్యాధితో బాధపడుతున్న 12వ తరగతి చదువుతున్న దివ్య స్వస్థత కొరకు. కొత్తగా కళాశాలలో చేరుతున్న- రాహుల్, సుమిత్, అరుణ్ ,శివాని, దివ్యలు -తమ తమ కళాశాలలో క్రైస్తవ సాక్షులుగా నిలబడుతూ, చదువు ఉన్నతి సాధించుటకు.

## 2 సెప్టెంబర్
శుక్రవారం

**పుట్టిన రోజు**
శ్రీమతి అంజన మసీహ్ సత్యప్రకాష్

# కర్నోన్గ్

## పవన్ కుమార్ & ప్రభాషిని దేవి

3 గ్రామాలకు క్రొత్తగా సువార్త. 2 క్రొత్త నిబంధనలను పంచాం. 3 రాత్రి కాల కూడికలు, 2 ఔట్రీచ్ కార్యక్రమాలను నిర్వహించాం. కిడ్నీ, ఊపిరితిత్తుల సమస్యలు వంటి పలు అనారోగ్యాలతో బాధపడుతున్న విక్టోరియాకు దైవస్వస్థత. భూర్, దినక్ గ్రామాలలో పరిచర్యకై 2 క్రొత్త పరిచయాలు ఏర్పడ్డాయి.

మన పరిచర్యలో సహాయకరంగా ఉండుటకై భారం గల స్థానిక సువార్తికుల అవసరత. సుని గ్రామంలో పరిచర్య చేయడానికి మన సువార్తికునికి ఒక ఇంటి అవసరత. జలారీ గ్రామ రచనపై, ఆ కారణంగా గ్రామస్తులు పెట్టిన కోర్టు కేసు సమసిపోవుటకు. దైవ పరిచర్య చేయడానికి ఎంతో ఉత్సాహంతో ఉన్న అంజలి, అందుకు భర్త సహకారం కొరకు.

# పంజాబ్

# లెహ్రా గగా

## ఇస్సాక్ ఆబెల్ & అన్న రోసలిన్

క్రీస్తు మందలో చేరిన 8 మంది. 10 క్రొత్త నిబంధనలను పంచాం. రెండు కొత్త గ్రామాలకు ఔట్రీచ్ పరిచర్య ద్వారా సువార్త. నిర్వహించబడుతున్న స్త్రీల కూడిక, హాజరవుతున్న వారు ప్రార్థనా కూడికను సైతం కలిగి ఉండాలని నిర్ణయించుకున్నారు. కొరియన్ గ్రామంలో విశ్వాసంలో జారిపోయిన వారి పునర్జీవం. సునామ్ సంఘంలో నూతన కార్యవర్గ ఎంపిక జరిగింది.

క్రొత్తగా పరిచితులందరూ సంఘానికి క్రమంగా వచ్చి, ఆయన మందలో చేరుటకు. దిబ్రా బ్లాక్‌లో ఉంటున్న ఐదు కుటుంబాలకై, చహర్ గ్రామానికై కొత్తగా సంఘాన్ని స్థాపించగలుగుటకు. సునమ్ లెహ్రా గ్రామాలలో పరిచర్య చేయుటకు సువార్తిక బృందం అవసరత.

## 3 సెప్టెంబర్
శనివారం

**పుట్టిన రోజు**
ఎగలైవన్.కె., శ్రీమతి చింగ్ హోయ్ కిం గిన్ సాన్

# మొగ

## జస్టిన్ సరళ్ & ఝాన్సీ రాణి

మూడు కొత్త గ్రామాలకు సువార్త. క్రీస్తు మందులో చేరిన 7 గురు. ఐదు సంపూర్ణ బైబిళ్ళు, 30 క్రొత్త నిబంధనలను పంచాం. ఒక కొత్త గ్రామంలో 14 రాత్రి కూడికలు, ఒక చిన్నారుల కూడికను నిర్వహించాం. మన సంఘ పరిచర్యను ఎంతో ఉత్సాహంగా చేస్తున్న మన్దీప్ అనే సంఘ పెద్ద. చర్మవ్యాధి నుండి రాణికి స్వస్థత. బ్రెయిన్ ట్యూమర్ నుండి ధరంకోట్ గ్రామ మొట్టమొదటి విశ్వాసియైన ప్రేమ్ సింగ్‌కు దైవ స్వస్థత.

అజిత్వాల్, జలాలబాత్, చుడ్‌చాక్ రాయ్ కోట్, కొత్లి , ధరంకోట్, బొపారా, పిందెర్‌కలన్, కిషన్ పుర, జగ్రోన్, చిద్దెక్, దూదికే గ్రామాలు సువార్తకై తెరవబడుటకు. క్రీస్తును అంగీకరించిన వారందరూ తమ విశ్వాసాన్ని బహిరంగపరచి, ఆరాధనకు క్రమం తప్పకుండా హాజరవుటకు. విశ్వాసంలో జారిపోతున్న వారందరి పునరు-జ్జీవం కొరకు. నడవలేకపోతున్న 12 ఏళ్ల సుమీరుకు, మూర్ఛవ్యాధి నుండి సల్మాకు, కిడ్నీ సమస్య నుండి గోపి గ్రామ ధరంపాల్ సింగ్‌కు, క్యాన్సర్ నుండి రమేష్‌లకు స్వస్థతలు కలుగుటకు. మద్యపాన బానిసత్వం నుండి -పరమ్ సింగ్, లవ్‌ప్రీత్ సింగ్, కరమ్ సింగ్, మన్ ప్రీత్ సింగ్, లత్తి సింగ్, హరణ్ , కాలా, చింటో, చరణ్‌జీత్ సింగ్, గగన్ దీప్ మజోర్, మింటులకు విడుదల కలుగుటకు. రిక్కీ, రసన్, మమత రిజియన్, సీమాలను దేవుడు బిడ్డలతో ఆశీర్వదించుటకు. మన విశ్వాసులైన -రజినీకౌర్, జ్యోతి కంజల్‌లకు దైవభక్తి గల జీవిత భాగస్వాములు లభించుటకు.

## ప్రార్థనతో ఉబికిన జలధార

గుజరాత్ రాష్ట్ర మోస్ద మిషన్ ఫీల్డ్‌కు చెందిన కుమినా గ్రామంలో, పార్సింగ్ భాయ్ అనే విశ్వాసి నివసిస్తున్నాడు. అతని ఇరుగు పొరుగు వారు నీటి వసతికై బోరుబావులు త్రవ్వించుకున్నారు. అయితే ,వారి బావుల్లో నీరు పడలేదు. పార్సింగ్ భాయ్ మన మిషనరీలను పిలిపించి, ప్రార్థింపజేసి బావి త్రవ్వగా, భూమిలో నుండి నీరు ఉవ్వెత్తున ఎగసి పడింది. హల్లెలూయ!!

# 4 సెప్టెంబర్
ఆదివారం

## పుట్టిన రోజు
ఎజకియ. ఆర్., ధర్మేంద్ర పరిచ్చ

# సంగూర్

## గింభల్ దిలీప్ భాయ్ & జ్యోతి

7 గ్రామాలకు సువార్త. క్రీస్తును బహిరంగంగా అంగీకరించిన 10మంది. 6 కొత్త నిబంధనలను, 2 సంపూర్ణ బైబిళ్ళను పంచాం. సిముకౌర్ నానమ్మ గారికి గ్యాస్ సిలిండర్ అగ్ని ప్రమాదం నుండి దైవ కాపుదల. గత నెలలో మనం, తినడం లేదు- తాగడం లేదు అని ప్రార్థించిన డింపుల్ పరిస్థితిలో ఎంతో మార్పు వచ్చింది. లివర్ ఇన్ఫెక్షన్ నుండి ధారాసింగ్‌కు స్వస్థత. కడుపులో క్యాన్సర్‌తో బాధపడుతున్న నూతన విశ్వాసురాలైన సోనియా కౌర్ స్వస్థత కొరకు. గత 7 సంవత్సరాలుగా మానసిక రుగ్మతతో బాధపడుతున్న మితు అనే నిపుణుడైన వడ్రంగి. దురాత్మల బారి నుండి– కృష్ణా దేవి పారోకౌర్‌ల స్వస్థత కొరకు. పక్షవాతంతో బాధపడుతున్న మహేష్ కుమార్, క్యాన్సర్‌తో బాధపడుతున్న బలిరామ్ ల స్వస్థతల కొరకు. దేవుడు– డింపుల్, సునియ మన్ప్రీత్‌లను బిడ్డలతో ఆశీర్వదించుటకు.

## ఏలియా దేవుడు

మధ్యప్రదేశ్ రాష్ట్రంలో అఖేడా మేవ్డ అనే ఒక గ్రామం ఉంది. మన మిషనరీ ఆ గ్రామంలో ఆదివారపు ఆరాధనను నిర్వహించడానికి వెళ్లారు. ఆరాధన ప్రారంభం అవ్వడానికి ముందు ఒక వ్యక్తి వచ్చి, అక్కడ ఏమి జరుగుతుంది అని విచారించాడు. ఆ తర్వాత అతను మన మిషనరీని కాలర్‌తో పట్టుకుని చర్చి నుండి బయటకు తీసుకువెళ్ళాడు. దానితో మన విశ్వాసులందరూ కోపోద్రేక్తులై అతనిపై అరవగా, అతడు మన మిషనరీ కాలర్‌ను వదిలి, అక్కడ ఉన్న క్రైస్తవ వ్యతిరేక కార్యాలయానికి రమ్మని మన మిషనరీని బలవంతం చేశాడు. మన మిషనరీ అందుకు వ్యతిరేకించడంతో, అతడు అక్కడున్న వారందరినీ తన సెల్ ఫోన్‌లో వీడియో తీసి, అనేక మందితో తిరిగి వస్తానని బెదిరించి, అక్కడి నుంచి వెళ్లిపోయాడు. అప్పుడు, మన విశ్వాసులందరూ మన మిషనరీని మరొక విశ్వాసి ఇంటిలో దాచి పెట్టి, పరిస్థితి సద్దుమణగాలని ప్రార్థించడం మొదలపెట్టారు. మన మిషనరీ దాగి ఉన్న ఇంటిని తెలుసుకున్న క్రైస్తవేతర శక్తులు, అక్కడికి చేరుకోవటం మొదలుపెట్టారు. ఇదంతా గమనించిన మన మిషనరీ తాను తప్పించుకోవడానికి వీలుగా పెద్ద వర్షం కురవాలని ప్రార్థించసాగాడు. దేవుడు ఆ ప్రార్థనను విని,పెద్ద వర్షాన్ని కురిపించారు. మన మిషనరీ క్రైస్తవేతరుల చేతిలో నుండి తప్పించుకుని వచ్చేసారు. మన మిషనరీ వెళ్లిపోయిన తర్వాత కూడా, వారందరూ ఆ ప్రదేశమంతా అతని కొరకు గాలించారు. హరి సింగ్ గారు ఆ ప్రార్థనను కొనసాగించారు. ఇప్పుడు అక్కడ, ప్రతిరోజూ విశ్వాసులు కూడి ప్రార్థిస్తున్నారు. దేవునికి స్తోత్రం.

# 5 సెప్టెంబర్
సోమవారం

**పుట్టిన రోజు**
ఎజకియ. ఆర్., ధర్మేంద్ర పరిచ్ఛ

## జైతో

### చిత్తరంజన్ టాండి & తేజస్విత

దైవ కృపతో క్రీస్తు మందిలో చేరిన 4గురు. 5 సత్సంగ్ కార్యక్రమాలు, 1 ఫిలిం కార్యక్రమం, 14 రాత్రి కూడికలను నిర్వహించాం. దురాత్మల బారి నుండి మన్ప్రీత్ కౌర్, సుఖ పాల్ కౌర్, గోర సింగ్, కోమల్దీప్ కౌర్లకు దైవిక విడుదల. 20 సంవత్సరాలుగా హై బీపీ, ట్యూమర్‌లతో బాధపడుతున్న మహేందర్ కౌర్‌కు స్వస్థత, తద్వారా రక్షణ. మాంత్రిక ప్రభావంతో -నిద్రలేమితో తరచుగా పశువులు అనారోగ్య పాలవ్వటం వంటి వాటి నుండి మన సత్సంగ్ కార్యక్రమం ద్వారా విడుదల పొందిన యశ్వంత్ సింగ్, క్రీస్తు నందలి తన విశ్వాసాన్ని బహిరంగంగా ప్రకటించడానికి సిద్ధం. మన సత్సంగ్‌కు హాజరై, ప్రార్థన ద్వారా దురాత్మ నుండి విడుదల పొందిన అంగ్రేజ్ సింగ్. వందెర్ గ్రామంలో క్రొత్తగా ప్రార్థనా కూడిక ప్రారంభం. క్రీస్తును బహిరంగంగా అంగీకరించడానికి సిద్ధంగా ఉన్న 10మంది.

సేవక్ సింగ్, రాజేంద్ర సింగ్, జితేంద్ర సింగ్, సాగర్ సింగ్, కుల్దీప్ సింగ్ అనే స్వతంత్ర పాస్టర్లు -మన విశ్వాసులను తప్పు త్రోవ పట్టిస్తున్నారు. బబ్లీ కౌర్ కుటుంబ పునరుజ్జీవం కొరకు. దబ్దీ కానా గ్రామంలో క్రొత్త బైబిల్ పఠన బృందాన్ని ప్రారంభించుటలో దైవ సహాయం కొరకు. ఈ ఫీల్డ్‌లో భారం కలిగిన స్థానిక సువార్తికుని నియామకం జరుగుటకు. మత్తా గ్రామంలో ఆగిపోయిన గురువారపు ఆరాధన పునః ప్రారంభం అవుటకు. మాంత్రిక ప్రభావం వలన మంచం పట్టిన జస్వీందర్ సింగ్ స్వస్థత కొరకు. మద్యపాన బానిసత్వం నుండి– అమన్దీప్ సింగ్, ఆకాష్ దీప్ సింగ్, మంతార్ సింగ్, గుర్జంత్ సింగ్, హర్మన్ దీప్ సింగ్, గుర్‌ప్రీత్ సింగ్, బల్వంత్ సింగ్, సుఖ్వీందర్ సింగ్, కరంప్రీతిసింగ్ ల విడుదల కొరకు.

## 6 సెప్టెంబర్
మంగళవారం

**పుట్టిన రోజు**
షేక్. సుభాని

# భటిండ

## సంజీబ్ ఆనంద్ & ప్రస్తుత, ప్రతాప రాహంగ్ & రష్మి ప్రభ

క్రీస్తును బహిరంగంగా అంగీకరించిన 16 మంది. 24 గ్రామాల్లో రాత్రి కూడికల నిర్వహణ. 4 ప్రదేశాలలో జీసస్ ఫిల్మ్ ప్రదర్శన. 10 క్రొత్త నిబంధనలను పంచాం. చార్ట్ సింగ్ మౌర్ గ్రామంలో ఆదివారపు ఆరాధనను ప్రారంభించగలుగుటలో దైవ కృప. సంఘంలో నిరంతర ప్రార్థనల ద్వారా ఫూలో గ్రామ జగ్దీప్ సింగ్‌కు దురాత్మ బారి నుండి విడుదల.

కేవలం 5 శాతం హిమోగ్లోబిన్ స్థాయితో ఉన్న, బుచు మండి గ్రామ సుస్మిత స్వస్థత కొరకు. యవనస్థులందరికీ తగిన ఉద్యోగాలు త్వరగా లభించుటకు. జీవితాంతం మందులు తీసుకోవాల్సిన కీళ్లవాతం నుండి మన స్థానిక సువార్తికుడు ప్రతాప్ రాహంగ్ భార్యయైన రష్మి ప్రభ బీర్ స్వస్థత కొరకు.

# హర్యాణ
# కలన్ వాలి

## విజయ్ కుమార్ & జెబల

6 గ్రామాలకు క్రొత్తగా సువార్త. క్రీస్తును అంగీకరించిన ఒక వ్యక్తి. 10 కొత్త నిబంధనలను, 3 సంపూర్ణ బైబిళ్ళను పంచాం. 25 గ్రామాలకు ఫాలోఅప్ పరిచర్య. 20 గ్రామాలలో రాత్రి కూడికల నిర్వహణ. ఆదివారపు ఆరాధనలు, 2 ప్రార్థనా సమూహాలను, ఉపవాస ప్రార్థనలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నాం. నిర్వహించిన విబియస్ కార్యక్రమంలో 64 మంది చిన్నారులు పాల్గొన్నారు. పక్షవాతంతో మంచాన పడి ఉన్న బిందెర్ కౌర్ కొరకు ఒదాన్ సంఘ విశ్వాసులు అందరూ ప్రార్థించగా, ఆమె- కొద్ది కొద్దిగా తింటూ, నడుస్తూ, తన పనులు తాను చేసుకోగలుగుతోంది.

తప్పుడు ప్రవచనాలు, స్వస్థతల కొరకు నిజ దేవుని విడిచిపోతున్న మన విశ్వాసులందరి కొరకు. దురాత్మ బారి నుండి విడుదల పొందిన జస్వీందర్ కౌర్, మద్యపానం నుండి కూడా విడుదల పొంది సంఘానికి హాజరవుటకు. కిడ్నీలో కణితి, ఊబ పొట్ట నుండి మన కలన్ వాలీ విశ్వాసి మొగ్రామ్ స్వస్థత కొరకు. దేవుడు జస్ప్రీత్ కౌర్‌ను బిడ్డతో ఆశీర్వదించుటకు. ధన్ ధన్ సద్గురు అనే దొంగ బాబా మాయలో పడి క్రీస్తును బహిరంగంగా అంగీకరించక వెనక్కి తిరిగిన ముగ్గురు వ్యక్తుల కొరకు.

**7 సెప్టెంబర్**
**బుధవారం**

ఉపవాస ప్రార్థన దినం
**పుట్టిన రోజు**
ఇవాంజిలిన్ జెమి రాబి

# ఫతేహాబాద్

## డేవిడ్ & జెబగ్రేస్

3 గ్రామాలకు సువార్త. క్రీస్తు మందలో చేరిన నలుగురు కొత్త విశ్వాసులు. 17 రాత్రి కూడికలు, 22 సత్సంగ్‌లు, 20 ఉపవాస ప్రార్థనలు, 5 స్త్రీల కూడికల నిర్వహణ. మన విశ్వాసి రాజ్‌కుమార్ కుమార్తెయైన రష్మికి వివాహమైన తర్వాత, రెండుసార్లు మృత శిశువులు జన్మించారు, దాన్ని శాపంగా భావించిన రాజకుమార్ ఆమెకు సువార్తను అందించారు, మన మిషనరీలను ఆమెకై ప్రార్థించమని కోరగా, దేవుడు ఆమెను ఒక బాలికతో ఆశీర్వదించారు. పాముకాటుకు గురైన రాజ్ పాల్ భార్యకు దైవ కాపుదల. మాదక ద్రవ్యాల బానిసత్వం నుండి కళావతికి దైవిక విడుదల.

మిరాశీ తెగవారు క్రీస్తు విశ్వాసంలో బలంగా ఎదుగుటకు. బొదియా గ్రామం సువార్తకై తెరవబడుటకు. 7 నెలలుగా నడవలేకపోతున్న సందీప్ కొరకు. మద్యపాన బానిసత్వం నుండి- బదోలన్ వాలి గ్రామ రాకేష్‌కు, షాహిదన్ వాలి గ్రామ అమర్జిత్‌కు, షాహీదన్ వాలి గ్రామ బంటీకి, అశోక్ నగర్ వాసులైన- రవి, జగ్గ, బాబు, పప్పు విడుదల కొరకు

# జీవన్ నగర్

## ఆలియా కిమ్ జెన & దీపిక జెన

16 గ్రామాలలో ఫాలోఅప్ పరిచర్య. 24 క్రొత్త నిబంధనలను పంచాం. 2 ప్రదేశాలలో విబిఎస్ కార్యక్రమం నిర్వహించగా, 95 మంది చిన్నారులు పాల్గొన్నారు. 6 సత్సంగ్‌లను, 6 రాత్రి కూడికలను, 1 స్త్రీల కూడికను, 9 బైబిల్ పఠన కార్యక్రమాలను నిర్వహించాం. 5 గ్రామాలలో నిర్వహించిన 'జీసస్ ఫిల్మ్' ప్రదర్శన ద్వారా అనేకమందికి సువార్త.

మన పరిచర్యను వదిలి వెళ్ళిన స్థానిక సువార్తికుడు మన 23 గ్రామాల పరిచర్యా సంబంధిత కార్యక్రమాలలో జోక్యం కలుగచేసుకునకుండా ఉండుటకు. విశ్వాసంలో జారిపోతున్న వారి పునరుజ్జీవం కొరకు. దురాత్మ ప్రభావంలో పడి ఉన్న ,గోరా సింగ్ కుటుంబమంతటి విడుదల కొరకు. పక్షవాతం నుండి విశ్వాకం స్వస్థత కొరకు. దురాత్మ బారి నుండి అమన్ విడుదల కొరకు.

**8 సెప్టెంబర్**
**గురువారం**

# ఉత్తరాఖండ్

## దినేష్ పూర్

### రామసామి జెరోం& ఆంతోనీ రాజం

ఒక గ్రామంలో 30 మందికి క్రొత్తగా సువార్త. క్రీస్తు మందలో చేరిన 13 మంది కొత్త విశ్వాసులు. 15 కొత్త నిబంధనలను పంచాం. 2 గ్రామాలలో విబిఎస్ లు నిర్వహించగా, 33 మంది చిన్నారులు పాల్గొన్నారు. కక్రాల గ్రామానికి క్రొత్తగా సువార్త, గ్రామస్థులు సువార్తకు చక్కగా స్పందిస్తున్నారు. డాక్టర్లు ఆశలు వదిలేసుకోమని చెప్పిన రాజుకు, ప్రార్థన ద్వారా లివర్, కిడ్నీ సమస్య నుండి స్వస్థత. సండే స్కూల్ తరగతులకు క్రమం తప్పకుండా హాజరవుతున్న పదిమంది కొత్త చిన్నారులు. తేలియా గ్రామ జగ్గు భాయ్ సువార్తకు స్పందిస్తూ, ఆసక్తిగా ప్రార్థనలకు హాజరవుతున్నాడు. చెవి సమస్య కొరకు ఆపరేషన్ అవసరమని చెప్పిన డాక్టర్లు, స్వస్థపడిన కల్పనను బట్టి ఆశ్చర్యపోయారు.

35 సంవత్సరాలుగా చర్మవ్యాధి, రక్తంలో ఇన్ఫెక్షన్, లివర్ సమస్యతో బాధపడుతున్న గురుచరణ్ స్వస్థత కొరకు. రాగిణి అనే చిన్నారి బాలిక మాట్లాడగలుగుటకు, నడవగలుగుటకు. రాగిణి తండ్రి గారికి మద్యపాన బానిసత్వం నుండి విడుదల కొరకు. ఆత్మహత్యా ప్రేరణ, నిరాశతో కృంగి ఉన్న పూజ విడుదల కొరకు. బల్విందర్ అనే వ్యక్తి ఆవును చంపి తిన్న సింహం, అడవి పక్కన నివసిస్తున్న కట్టు పులి-య గ్రామ విశ్వాసుల కాపదల కొరకు. ఓం ప్రకాష్ కుటుంబంలో శాంతి నెలకొనుటకు.

# రాజస్థాన్

## ఉదయపూర్

### ఆశిష్ కుమార్ & సవితా దేవి

4 గ్రామాలకు సువార్త. క్రీస్తు మందలో చేరిన 10 మంది. 30 క్రొత్త నిబంధనలను, 6 సంపూర్ణ బైబిళ్ళను పంచాం. ఒక గ్రామంలో ఆత్మల రక్షణ, సండే స్కూల్ కార్యక్రమాల నిర్వహణ. దేవుడు, ఈ సంవత్సరంలో వ్యవసాయం నిమిత్తమై మంచి వర్షాలు తగిన సమయంలో అనుగ్రహించారు. దురాత్మ బారి నుండి ఫుటు, రాధా లకు విడుదల.

క్రీస్తును అంగీకరించిన వారికి షెడ్యూలు తెగలకు సంబంధించిన ప్రభుత్వ పథకాలు లబ్ధి జరగకూడదని తయారుచేసిన ముసాయిదాను ఉయద్పూర్ అమలుపరచుచుండగా అనేకమంది విశ్వాసులు ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితి మారునట్లు. దురాత్మబారి నుండి పాయల్, తారా విడులకొరకు, టిబి నుండి సుకన్ స్వస్థత కొరకు.

## 9 సెప్టెంబర్
శుక్రవారం

### పుట్టిన రోజు
శ్రీమతి యేసురెతియం త్యాగరాజన్,
అనిల్‌కుమార్ బిసోయ్, శ్రీమతి రాణి సుకాంతో
సింగ్, జీవనందన్,
శ్రీమతి రాంథే నైనాబెన్ దేవిభాయ్

## ఉత్తరప్రదేశ్
### టుండ్లా
### పచ్చియాబాయ్ పొహ్నాభాయ్ & సవితాబెన్

జీప్ బృందం వారి ద్వారా 35 గ్రామాలలో సువార్త ప్రకటన. ఒకరు క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. 1 సంపూర్ణ బైబిల్, 50 కొత్త నిబంధనలను పంచాము. 5 గ్రామాలలో ఫాలోఅప్ పరిచర్య జరిగింది. 3 ప్రాంతాల్లో స్త్రీల కూడిక నిర్వహించబడింది. టుండ్లా, హల ్పర, ఎన్.కల్యాంలలో ఆరాధనకై క్రమంగా కూడుకుంటూ ప్రభువు ఆరాధిస్తున్నారు.

తనుమై గ్రామానికి చెందిన మున్నాలాల్, ల క్ష్మణ్, ధరోవిర్‌ల రక్షణ కొరకు, జటవ్ ప్రజా గుంపును సువార్తీకరించుటకు, జరగనున్న రాత్రి కూడికలు, ఫాలోఅప్ పరిచర్య, సీకర్స్ కాంప్, ట్రైనింగ్ ప్రోగ్రాంలు మంచిగా జరుగునట్లు.

## రాణియ
### మొంగ్వై ఫోం & నిషా ఫోం

ఒక గ్రామంలో సువార్త ప్రకటన జరిగింది. 8 మంది ప్రభువునందు తమ విశ్వాసాన్ని అంగీకరించారు. 10 కొత్తనిబంధనలు, 3 సంపూర్ణ బైబిళ్లు, 2 రాత్రి కూడికలు, 8 ఆరాధన కూడికలు, 2 బైబిల్ స్టడీస్, 10 ప్రదేశాల్లో ఫాలోఅప్ పరిచర్య, 1 స్త్రీల కూడిక, 1 విశ్వాసుల కూడిక జరిగాయి. మర్ఘుల గ్రామంలో ప్రార్థన ఒక చిన్న గుంపు ఏర్పడింది.

80 మందిని ఈ సం॥ము ప్రభువునందు విశ్వాసంలో నడిపించుటకు. దిలీప్, అనురాధ, గీత, చంద్రప్రభ, ఫూలన్‌దేవి, అంజలిలు దురాత్మబారి నుండి విడుదల కొరకు. విశ్వాసం నుండి వెనక్కు జారిన బన్సీలాల్ నైహి కుటుంబం కొరకు, ఆరాధనకు రాకుండా అడ్డుకుంటున్న రేఖ భర్త మారుమనస్సు కొరకు.

**10 సెప్టెంబర్**
శనివారం

**పుట్టిన రోజు**
శ్రీమతి సప్నా ఓంప్రకాష్

## ఘటంపూర్

### హెలున్ జె. తౌతంగ్ & చింగ్‌బోయ్

4 కొత్త గ్రామాల్లో సువార్త ప్రకటన జరిగింది. 46 కొత్త నిబంధనలు మరియు 8 బైబిల్స్‌ను పంచాము. 13 రాత్రి కూడికలు జరిగాయి. ముగ్గురు ప్రభువునంగీకరించారు. సీల్‌పూ-ర్ గ్రామంలో సువార్తకు మంచి స్పందన లభిస్తుంది. విశ్వాసంలో వెనుకబడ్డ 2 కుటుంబాలు మరియు ఒక క్రొత్త విశ్వాసి చిల్లి గ్రామంలో క్రమంగా ఆరాధనకు వస్తున్నారు. క్రైస్తవ వ్యతిరేకత శక్తుల నుండి దేవుడు విశ్వాసులను కాపాడుతూ వారి యొక్క ప్రతి అవసరతను తీరుస్తున్నారు.

కొత్త విశ్వాసులు ఆత్మీయంగా బలపడునట్లు మరియు వారి కుటుంబాలు కూడా ప్రభువులో విశ్వాసముంచునట్లు. అవుట్‌రీచ్ వర్క్ కొరకు, సీకర్స్ ఫాలోఅప్ కొకు, నూతన విశ్వాసులు దిలిప్, పింకిలు దురాత్మబారి నుండి విడుదల కొరకు. అవెూలి మరియు బవన్ సబ్ సెంటర్‌లలోని స్థానిక సువార్తికుడు పరిచర్యలో చొరవ తీసుకునేటట్లు.

## మధ్యప్రదేశ్
## నివాలి

### చన్నమల్లప్ప & రూప

2 కొత్త గ్రామాల్లో సువార్త ప్రకటన జరిగింది. 8 మంది క్రీస్తునందు తమ విశ్వాసాన్ని బహిరంగంగా అంగీకరించారు. కొత్త నిబంధనలు మరియు ఒక బైబిల్‌ను పంచాము. ఫిల్మ్ పరిచర్య, ఔట్‌రీచ్ పరిచర్య, నూతన విశ్వాసుల ట్రైనింగ్, స్త్రీల ట్రైనింగ్, రాత్రి కూడికలు, బైబిల్ స్టడీస్ మంచిగా జరిగాయి. నూతన ఆరాధన గుంపు ఏర్ప డింది. రమేష్‌భాయ్ పంచాయతీ ఎలక్షన్స్‌లో విజయం సాధించాడు. అంతమాత్రమే గాక మన మిషనరీను కూడా వ్యతిరేకతల మధ్య పోలీస్ స్టేషన్ నుండి విడిపించాడు.

నివాలి ప్రజాగుంపు మధ్య పరిచర్య విస్తరణ కొరకు. ఫర్‌ోద్లాపాని చర్చి నిర్మాణానికి విశ్వాసులు ముందుకు వచ్చి పాల్గొనునట్లు. సువార్తికుని రూమ్ దొరుకునట్లు. ముకేష్‌కు మంచి జీవిత భాగస్వామి కొరకు. జరగనున్న ఫాలోఅప్ మీటింగ్స్ మరియు ఫిల్మ్ పరిచర్య కొరకు.

**11 సెప్టెంబర్**
**ఆదివారం**

**పుట్టిన రోజు**
శ్రీమతి కషేలి యాక్టో ఛోపి,
మేల్సీ యం.హెచ్. ఘువాసి

## మోరెన

### జెబకుమార్ & జయంత్రి గ్రేస్

2 కొత్త గ్రామాల్లో సువార్త ప్రకటన జరిగింది. 20 కొత్త నిబంధనలు పంచాము. ఇద్దరు ప్రభువునంగీకరించారు. ఎలక్ట్రిక్ షాక్ నుండి సునీ తల్లిని దేవుడు అద్భుతరీతిగా కాపాడాడు. మార్కెట్‌లో పోగొట్టుకున్న రూ.60,000/- ధనాన్ని ప్రీతి తిరిగి పొందుకున్నది. అనుకోని విపత్తు నుండి దేవుడు రాందిన్ కుటుంబాన్ని కాపాడాడు.

చత్యేకపురా గ్రామ విశ్వాసులు ప్రభువునందు స్థిరంగా నిలిచియుండునట్లు. ఖేడామేవడా గ్రామ విశ్వాసుల ఆరాధనకు మంచి స్థలం దొరుకునట్లు. బుధరాంపుర ఆరాధన ఎటువంటి వ్యతిరేకతలు లేకుండా క్రమంగా జరుగునట్లు. కాన్సర్‌తో బాధపడుతున్న ప్రోన్‌కోడ్స్ ప్రమోద్ తల్లి మరియు భూదేవి కొరకు మరియు బ్లడ్ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న మహిమ స్వస్థతలు పొందుకొనునట్లు

**బీహార్**

## రాణిగంజ్

### యం. జాన్ & సెలినా జాయ్స్

7 గ్రామల్లో ఫిల్మ్ పరిచర్య జరిగింది. 250 మంది సువార్త ప్రకటన జరిగింది. 2 గ్రామాల్లో క్రమంగా బైబిల్ స్టడీస్ జరుగుతున్నాయి. ఆదివారం ఆరాధన 3 ప్రదేశాల్లో క్రమంగా జరుగుతున్నది. ఫిల్మ్ పరిచర్యలో దీప్‌నారాయణ్ ఎంతగానో సహాయపడుతున్నాడు.

ఫిల్మ్ పరిచర్య ద్వారా అనేకులు ప్రభువునందు విశ్వాసముంచునట్లు. వర్షాకాలంలో పరిచర్య ఓడలలో ప్రయాణం చేసే పరిస్థితులు ఉన్నందున గోవిందపూర్, బెహతై గ్రామాల్లో మంచి రోడ్లు మరియు బ్రిడ్జిల నిర్మాణం కొరకు. మద్యపాన బానిసత్వం నుండి బిందేశ్వర్, రిషిదేవ్, అరివింద్ రాంలు విడుదల పొంది ప్రభువునంగీకరించునట్లు. మూత్రాశయ సమస్య నుండి షిబానంద్ యాదవ్ స్వస్థత కొరకు. ధమసైనా గ్రామంలోని సైనిమెహతా తన గ్రామంలో ఫిల్మ్ పరిచర్య కొరకు మన మిషనరీలు ఆహ్వానించింది, కానీ షిఫత్‌రాం దానిని అడ్డుకుంటుండగా అతని మారుమనస్సు కొరకు.

## 12 సెప్టెంబర్
సోమవారం

**పుట్టిన రోజు**
శ్రీమతి మేబెల్ క్రిస్టోఫర్,
శ్రీమతి ఇర్గర్ రేష్మ మారుతి

# జార్ఖండ్

## హన్స్‌దిహా

### తిమోతి & ముత్తుసెల్వి

7 కొత్త గ్రామాల్లో సువార్త ప్రకటన జరిగింది. 7 గురు ప్రభువునంగీకరించారు. తల్జారాణిలో నూతన ఆరాధన బృందం ఏర్పడింది. గంగువారా గ్రామంలో సువార్త వ్యతిరేకులకు మారుమనస్సు కలిగింది. 9 మంది తమ విశ్వాసాన్ని ప్రకటించడానికి సిద్ధంగా ఉన్నారు.

అన్ని ఆరాధన బృందాలు సంఘాలుగా ఏర్పడునట్లు. క్రీస్తులో వెనుతిరిగి 35 కుటుంబాల కొరకు. సువార్త ప్రకటన గోల్‌ను రీచ్ అయ్యేట్లు. ఫిల్మ్ పరిచర్య మరియు గృహ దర్శనాల ద్వారా ద్వారా అనేకులు ప్రభువునంగీకరించునట్లు. స్థానిక సువార్తికుడు నరేష్ కుటుంబం బిడ్డతో ఆశీర్వదించబడునట్లు. సువార్తను వ్యతిరేకిస్తున్న వారి మారుమనస్సు కొరకు.

## బటిటోల

### జీవన్ రంజన్ & స్నిగ్ధ

39 మంది క్రీస్తునంగీకరించారు. పహార్ పూర్ చర్చి ప్రతిష్ట కార్యక్రమంగా ప్రభువు మహిమార్థం జరిగింది. రాత్రి కూడికలు, బిలీవర్స్ కాంప్, స్త్రీల కూడిక, పిల్లల కూడిక, యవ్వనస్థుల కూడికలు అర్థవంతంగా జరిగాయి. ఒక కుటుంబం ప్రభువునంగీకరించింది.

నూతన విశ్వాసులు ప్రభువులో స్థిరంగా ఎదుగునట్లు. ప్రభువులో నిద్రించిన ఖేర్వా సంఘం పెద్ద కుటుంబ ఆదరణ కొరకు. పంటలకు మంచి వర్షాల కొరకు. జరగనున్న పరిచర్య కొరకు.

# 13 సెప్టెంబర్
మంగళవారం

## దోనిబిచకాని & పడరి సిడిసి

### గజేన్ & రోషిల

క్రమంగా జరుగుతున్న పరిచర్య, బుధవారం ప్రార్థన, మోమరీ వర్స్ మరియు పాటలు నేర్చుకొనుట. స్కూల్ వర్క్ క్రమంగా జరుగుతున్నది. ప్రభువు, స్టాఫ్ మరియు విద్యార్థులందరికి మంచి ఆరోగ్యాన్ని ఇచ్చినందుకు. స్క్రిప్చర్ యూనియన్ ద్వారా స్టాఫ్ అందరికి ట్రైనింగ్ మంచిగా జరిగింది. ఇక్కడి విద్యార్థులందరు అత్మీయంగా మరియు చదువులో ఎదుగునట్లు. ఇక్కడ మొత్తం 5555 మంది పిల్లలు ఉన్నారు. స్టాఫ్, వార్డెన్, వంట మనిషి కొరకు క్రమంగా ప్రార్థించండి.

## సహెర్జోరి

### ముత్తయ్య శామ్యూల్ & మార్గరెట్

22 కొత్త గ్రామాల్లో సువార్త ప్రకటన జరిగింది. 38 మంది ప్రభువునంగీకరించారు. ఒకరి సంపూర్ణ బైబిల్ ఇవ్వబడింది. ఒక గ్రామంలో ఫిల్మ్ పరిచర్య, 16 గ్రామాల్లో రాత్రి కూడికలు జరిగాయి. చిన్న విశ్వాసుల బృందం ప్రార్థన వల్ల రెండు రూపాయల కాయిన్ మ్రింగి ఎంతో ఇబ్బంది పడ్డ 4 సం॥రాల లూకస్ మోషన్ ద్వారా విసర్జించాడు.

ఈ ఫీల్డ్‌లో అన్ని గ్రామాల్లో పరిచర్యకు ద్వారాలు తెరువబడునట్లు. జెల్లి సిడిసిలోని 53 మంది విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల కొరకు. తెలియని వ్యాధితో బాధపడుతున్న విశ్వాసి మోంగల్ సోరెన్ స్వస్థత పొందునట్లు.

## క్రీస్తు రహిత కంపెనీలో ఉద్యోగం వద్దు

ఉత్తరప్రదేశ్‌లోని ఘూతంపూర్ ఫీల్డ్‌లో అజయ్ అనే యువవిశ్వాసి జీవిస్తూ ఉన్నాడు. అతను ఒక కంపెనీలో పని చేస్తూ ఉండేవాడు. అతని తోటి పనివారు అతడిని క్రైస్తవేతర పూజలు, సంప్రదా-యాలు చేయమని బలవంతం చేసేవారు, అయితే అతను, తాను విశ్వాసినని, క్రీస్తుకు చెందని పనులను చేయనని వ్యతిరేకించేవాడు. అయితే వారందరూ అతడిని ఆయా పనులు చేయమని నిరంతరం ఒత్తిడి చేసేవారు. దానితో కలత చెందిన అజయ్ ఆ ఉద్యోగాన్ని వదలి వేయడానికి సిద్ధపడ్డాడు. అతని క్రైస్తవేతర బంధువులందరూ ఆ ఉద్యోగాన్ని వదిలివేస్తే ఆర్థికంగా ఎంతో ఇబ్బంది పడవలసి వస్తుందని అతనికి నచ్చచెప్తూ ఉండేవారు. అయితే, విశ్వాసియైన అతని సహోదరి అనుష్క ఆ కంపెనీలో ఉద్యోగాన్ని వదిలేయమని ప్రోత్సహించింది. దానితో అతడు ఆ ఉద్యోగాన్ని వదిలివేశాడు. ఆ మరుసటి దినమే అతను ఉద్యోగం కొరకు వేరే కంపెనీలో దరఖాస్తు చేసుకోగా గత కంపెనీలో కంటే అతనికి 1500/- రూపాయల అధిక జీతంతో ఉద్యోగం లభించింది.

# 14 సెప్టెంబర్
బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

**పుట్టిన రోజు**

జాన్ డేవిడ్.యం.

## జగన్నాథ్‌పూర్

### బసుదేవ్ మాల్టో & బసంతి మాల్టో

4 కొత్త గ్రామాల్లో సువార్త ప్రకటన జరిగింది. 11 కొత్త నిబంధనలను, ఒక సంపూర్ణ బైబిల్‌ను అందించాము. 3 గ్రామాల్లో ఫాలోఅప్ పరిచర్య జరిగింది. 4 ప్రదేశాల్లో నూతన విశ్వాసుల ట్రైనింగ్ జరిగింది. 58 మంది క్రీస్తును అంగీకరించారు. 17 ప్రదేశాల్లో రాత్రి కూడికలు జరిగాయి. మిషనరీల ప్రార్థన ద్వారా మానసికరుగ్మత నుండి సీనా విడుదల పొందింది. పాముకాటు నుండి స్వస్థత కొరకై మాంత్రికుల దగ్గర వెళ్ళమన్ని బజ్లోదిరి, సుమన్‌ను అనేకులు కోరగా వారి మన మిషనరీల ప్రార్థన ద్వారా స్వస్థత పొందారు. వ్యతిరేకతల ప్రభువు విశ్వాసంలో వెనుకకు వెళ్ళినవారు తిరిగి ప్రభువు దగ్గరకు వస్తున్నారు.

దికియా సంఘానికి కొత్తగా వస్తున్న వారి ఆత్మీయ ఎదుగుదల కొరకు. లోకా, గుండిజోడాలలో జరుగుతున్న చర్చి నిర్మాణ పనులు త్వరగా పూర్తగునట్లు. రాజీవ్‌జుమ్మా కుటుంబం బిడ్డతో ఆశీర్వదించబడునట్లు. మానసికరుగ్మత నుండి జెంప్ సింగు, పూనం బిరువా విడుదల కొరకు. టిబి నుండి జోహాన్, హరిసింగ్ స్వస్థత కొరకు.

## దురాత్మ పారిపోయింది.

హిమాచల్ ప్రదేశ్‌లోని మోరి ఆరాధనా కేంద్రానికి చెందిన విశ్వాసి అంకిత. ఆమె తల్లి, ఆమె భర్త విశ్వాసులు కారు. గత జూన్ నెలలో అంకితకు మాటలు రావడం ఆగిపోయాయి. ఆమెను పరీక్షించిన వైద్యులు ఆమె ఆరోగ్యంగానే ఉందని తెలియజేశారు. ఆ తరువాత మూడు రోజులు కూడా ఆమె మాట్లాడలేకపోయింది. ఇదంతా గమనించిన కుశాదేవి అనే అంకిత పొరుగింటి విశ్వాసురాలు , ఇదంతా దురాత్మ కారణంగానే జరుగుతుందని భావించింది. అంకిత విడుదల కొరకు ప్రార్థించమని మన మిషనరీను కోరింది. ఆ మరుసటి ఆదివారం, అంకిత ఆదివారపు ఆరాధనకు తన భర్తతో కలిసి హాజరైంది. అక్కడి వారు ఆమె కొరకు ప్రార్థించినా ఆ దురాత్మ నుండి ఆమెకు విడుదల కలగలేదు. దానితో మన మిషనరీ, స్థానిక సువార్తికుడు కలిసి అంకిత ఇంటి వద్ద ప్రార్థనను నిర్వహించాలని తలంచారు. ఆ వేడుక చూడడానికి చుట్టుపక్కల నుండి 22 మంది వ్యక్తులు గుమిగూడారు. అందరూ చూస్తూ ఉండగా మన విశ్వాసుల, సువార్తికుని, మిషనరీల ప్రార్థనతో దురాత్మ ఆమెను విడిచి పారిపోగా, అంకిత తిరిగి మాట్లాడడం ప్రారంభించింది. చూడ వచ్చినవారు నిశ్చేష్టులై నిలచి, సువార్తను విన్నారు.

## 15 సెప్టెంబర్ గురువారం

### పుట్టిన రోజు

వసావ భాన్‌సింగ్ మౌర్య, పాల్ దయాసింగ్. వై., శ్రీమతి సావిత్రి కుమార్, శ్రీమతి ఎమిమల్ తిలక్

# సెయింట్ థామస్ ఇంగ్లీష్ స్కూల్ బాయ్స్ హాస్టల్ సిడిసి పంథేని

విక్టర్ & నహోమి, కిప్‌జెన్& మవి, చాందిని, మెర్సీ, సురజన

కెరెన్ స్కూల్‌లో చదువుతున్న 6 గురు విద్యార్థులు పరీక్షలు మంచిగా రాసి ఉత్తీర్ణుల య్యారు. 6 గురు విద్యార్థులు కెరెన్ స్కూల్ అడ్మిషన్ పొందారు. డే కేర్ విద్యార్థులు వర్షాల సమయంలో కూడా స్కూల్‌కు క్రమంగా హాజరయ్యారు. 15 మంది విద్యార్థులు హాస్టల్‌లో కొత్తగా చేరారు. రీస్ మాల్టో, మార్కస్ మాల్టోలు బిషప్ హెబెర్ కాలేజి నుండి గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు.

పంథేని గ్రామం చుట్టుప్రక్కల అనేక సర్పాల నుండి పిల్లలు మరియు గ్రామస్థుల కాపుదల కొరకు. స్వైన్‌ఫ్లూ వలన అనేక పందులు చనిపోవుచుండగా తమ జీవనాధారాన్ని కోల్పోతున్న గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. కెరెన్ స్కూల్ కొత్త అడ్మిషన్ పొందిన విద్యార్థులు మంచిగా చదువుకొనేటట్లు. దక్షిణ భారతదేశం నుండి వచ్చిన కొత్త టీచర్స్ ఇక్కడి పరిస్థితులకు అలవాటుపడునట్లు. విద్యార్థుల కొరకు కొత్త చర్చి నిర్మాణం కొరకు. 6 గురు విద్యార్థులకు డిగ్రీ అడ్మిషన్ కొరకు. విద్యార్థుల కొరకు ఇంగ్లీష్ మీడియం పుస్తకాల కొనుగోలు కొరకు.

### మనకు వ్యతిరేకంగా ఎవరు నిలబడగలరు?

పశ్చిమ బెంగాల్‌లోని పకువాహత్ ఫీల్డ్‌లోని గుహల్ జే గ్రామంలో, 26-07-22న నిర్వహించిన సువార్త పరిచర్యను క్రైస్తవ వ్యతిరేక శక్తులు అడ్డగించాయి. సువార్తికుడు- సైమన్ కిస్కు, వాలంటీరు- విజయ ముర్మూలు సువార్తను ప్రచురిస్తూ ఉండగా, క్రైస్తవ వ్యతిరేకులు వారిని తప్పుడు అభియోగాలతో నిందించారు. వారు తమ గ్రామానికి ఇక రాకూడదంటూ బెదిరించారు. వారిని కొట్టడానికి కూడా సిద్ధపడ్డారు. అయితే ఇదంతా పగటిపూట జరగడంతో వారు తమ ప్రణాళికను ఆపివేశారు. దేవుడు వారితో మాట్లాడడం వలన మాత్రమే ప్రమాదం తప్పిపోయింది, మన మిషనరీలకు ఎటువంటి హాని కలుగలేదు. గుహల్ జే గ్రామస్థులు అందరూ తమ పాపాలను ఒప్పుకొని క్రీస్తును తమ సొంత రక్షకునిగా అంగీకరించునట్లు ప్రార్థించండి.

## 16 సెప్టెంబర్
శుక్రవారం

**పుట్టిన రోజు**
శ్రీమతి హేనా కుమారి గన్‌సాల్వేస్

# వెస్ట్ బెంగాల్
## తపన్

### కింగ్‌స్లే లివింగ్‌స్టన్ & డెల్ఫిన్ కింగ్‌స్లే, రంజన్ ఖస్లా, సతీష్ కుమార్

ప్రభువునంగీకరించిన 21 మంది. 8 అవుట్‌రీచ్ ప్రోగ్రాంలు, 5 రాత్రి కూడికలు, 6 ఫిల్మ్ పరిచర్యలు జరిగాయి. దురాత్మబారి నుండి మరియు చెడు అలవాట్ల నుండి శ్రీమతి అరోతి హెమ్రోన్ విడుదల పొందింది. జాండిస్ నుండి నిరాల హెమ్రోన్, నయోని కిస్కు, ఝుమ్రి ముర్మ్ హైబిపి నుండి, మిస్త్రి టుడు బాయిల్స్, బహుమణి హన్స్‌డక్ మానసికరుగ్మత నుండి స్వస్థతలు పొందుకున్నారు. 3 సం॥రాల అర్కో ముర్మ్ ఆడుకొంటుంగా కరెంట్ షాక్ నుండి ప్రభువు కృప వలన రక్షించబడ్డాడు.

పరిచర్యలో ఈ నెల టార్గెట్‌ను రీచ్ అయ్యేటట్లు. సంతాల్ తప్పుడు బోధలు నుండి గ్రామస్థుల విడుదల కొరకు. డబ్బు కొరకు వారి గ్రామస్థులను వారి మోసగిస్తున్నారు. లతిక హన్స్‌డక్, సుకుర్‌ముని, రబోన్ టుడు, బిమోల్ హెమ్రోన్, జోత్స్న, లతిత ముర్మ్, జెతా సోరెన్, పరిమల్ సోరెన్ కుటుంబాలు ప్రభువునంగీకరించునట్లు. కనహర్, కడిటోల, సియల్‌గంజ్, హటట్‌పొడ, జొబెటోల, జగదీష్‌పూర్, ధీనగర్, జడ, దంగ్రటోల, బోల్‌నాథ్‌పూర్‌లలో సువార్తకు ద్వారాలు తెరువబడునట్లు. సుక్‌లాల్ సోరెన్, అబినాష్ సోరెన్, సునిరాం సోరెన్, నారా-యణ్ టుడు, సోం హన్స్‌డక్, సెబెల్ మర్డి, కబిరాజ్ ముర్ములు మన పరిచర్యను అడ్డగిస్తుండగా ప్రభువు వారికి మారుమనస్సు అనుగ్రహించునట్లు. అనేక సంవత్సరాల నుండి బిడ్డ కొరకు చూస్తున్న రాజు-న-యన్ కుటుంబం కొరకు. టిబి నుండి ఫూల్ ముర్మ్ స్వస్థత కొరకు. కిడ్నీలో స్టోన్ నుండి కిరన్ మరాండి స్వస్థత కొరకు. జరగనున్న ఫిల్మ్ పరిచర్య, అవుట్‌రీచ్, బిలివర్స్ కాంప్, ఇంటింటి ప్రార్థనలకు క్రమంగా మరియు అర్థవంతంగా జరుగునట్లు. మన సువార్తికుని కుటుంబం కొరకు, సంఘ పెద్దల మరియు వాలంటీర్‌ఎస కుటుంబాలు ఆత్మీయంగా బల మొందునట్లు మరియు పరిచర్యను ముందుకు నడిపించునట్లు.

**17 సెప్టెంబర్**
**శనివారం**

# బాలూర్‌ఘట్

## హరమోహన్ & సూసమ

32 గ్రామాల్లో ఫాలోఅప్ పరిచర్య జరిగింది. 5 గ్రామాల్లో ఫిల్మ్ పరిచర్య జరిగింది. బైబిల్‌ను ఒకరికి అందించాము. సంఘ పెద్దలు మరియు సువార్తికులకు ట్రైనింగ్ జరిగింది. తాత్కాలిక చర్చి నిర్మాణం కొరకు సంఘ పెద్ద సుశీల్ హన్స్‌డక్ తన స్థలాన్ని ఇచ్చాడు. పాముకాటు నుండి 7 సం॥రాల జయదీప్ రక్షించబడ్డాడు. సుజయ్ రుమాటిక్ నొప్పుల నుండి అంజలి జాండిస్ నుండి స్వస్థత పొందుకున్నారు. మన విశ్వాసులు 3 గ్రామాల్లో సువార్త పరిచర్య చేశారు.

దాన్‌పూర్ నుండి పునుల్ సోరెన్, రసిటోల నుండి ఫేస్ మరాండి, దంగా నుండి శాటిల్లిట్ సోరెన్, లఖిటోల నుండి రాహుల్, ఉదల్ నుండి పిపింగ్, ఖతంగ్ నుండి రబేస్, బస్‌నాయ్ నుండి మట్లాలు ప్రభువునంగీకరించుట కొరకు. విబిఎస్, కాంప్స్, ట్రైనింగ్ ప్రోగ్రాంలు మంచిగా జరుగునట్లు. లివర్ ప్రాబ్లంతో ఉన్న సబిత్రి స్వస్థత కొరకు. అనారోగ్యంతో బాధపడుతున్న దుమినిక్, సోనయ్ స్వస్థత కొరకు.

## బీదల ఆర్తనాదానికి దేవుని స్పందన

మధ్యప్రదేశ్‌లోని ధూల్కోట్ ఫీల్డ్‌లోని కడకు గ్రామంలో సోహన్ అనే 10 నెలల శిశువు నివసిస్తున్నాడు. వెన్నెముకలోని పుండు కారణంగా అతని మలాశయం మూసుకుపోయింది. దానితో అతను మలవిసర్జన చేయలేని పరిస్థితి ఏర్పడింది. వైద్యుడు శస్త్రచికిత్స అవసరమని తెలియజేశారు. ఒక శస్త్ర చికిత్స జరిగింది. మరొక శస్త్ర చికిత్స చేయవలసి ఉన్నది. సోహన్ చాలా బలహీనంగా ఉండటంతో, కొంతకాలం ఆగిన తర్వాత 2వ శస్త్రచికిత్స చేద్దామని వైద్యులు సలహా ఇచ్చారు. అయితే ఆ తల్లిదండ్రులు వద్ద అందుకు తగిన ధన సదుపాయం లేకపోవడంతో, వారు ఆ బాలుని పరిస్థితిని దేవుని చేతులకే అప్పగించారు. సోహాన్ తల్లిదండ్రులు తమ ఇంటి వద్ద ఒక ప్రత్యేక ఉపవాస ప్రార్థనను నిర్వహించారు. విశ్వాసులందరూ కూడి వచ్చి, సోహాన్ కొరకు విలపించి ప్రార్థించారు. దేవుని మహాకృపవలన ఆ బాబు స్వస్థత పొందాడు. ఎటువంటి ఇబ్బంది లేకుండానే మల విసర్జన చక్కగా సాగిపోతున్నది. ఈ అద్భుతమైన స్వస్థతను బట్టి దేవునికి స్తోత్రం. హల్లెలూయ.

**18 సెప్టెంబర్**
**ఆదివారం**

**పుట్టిన రోజు**
జాన్ స్టీఫెన్.వై.

## జంబోని

ఎప్రాయం మల్లి & ప్రసోంశిత మల్లి

5 గ్రామల్లో సువార్త ప్రకటన జరిగింది. 5 కొత్త నిబంధనలు మరియు ఒక బైబిల్ పంచాము. 4 గురు ప్రభువునంగీకరించారు. దురాత్మబారి నుండి సిముల్ ముర్ము విడుదల పొందాడు. బితుతి పుష్పన్ ఇంటిలో అనారోగ్యంతో బాధపడుతున్న వారి కొరకు ప్రత్యేక ప్రార్థన మరియు నూనె రాసి ప్రార్థించడం జరిగింది.

ఇద్దరు స్థానిక సువార్తికులు మరియు వాలంటీర్ భారంతో పరిచర్య చేయునట్లు. స్వస్థత పొందిన సిముల్ కుటుంబ రక్షణ కొరకు. శరీర మీద కురుపుల నుండి సుబతహరి స్వస్థత కొరకు.

## పునరుత్థానుడైన దేవుని శక్తి

పశ్చిమ బెంగాల్‌లోని రాణిగంజ్ ఫీల్డుకు చెందిన బతన్ గ్రామస్థురాలైన శ్రీమతి పాణీ తుడు అర్ధరాత్రి 12, ఉదయం 4 గంటల మధ్య మృతి చెంది ఉండవచ్చని గ్రామస్థులు నిర్ధారించారు. అయితే, ఆమె తల్లిదండ్రులు ఆమెను ఏదైనా ఆసుపత్రికి తీసుకువెళ్లాలని తలంచారు. ఎక్కడికి వెళ్లినా ఏమీ ఉపయోగం ఉండదని, గ్రామస్థులు హాస్యమాడారు. ఇటువంటి పరిస్థితుల్లో ఆమె కుటుంబ సభ్యులందరూ ఆమె కొరకు ప్రార్థించి ఆమెను ఆసుపత్రికి తీసుకువెళ్లడానికి బయలుదేరారు. మార్గమధ్యంలో పాణీ తుడు తిరిగి శ్వాసించడం మొదలు పెట్టింది. మంచి ఆరోగ్యంతో ఉన్న ఆమె, ఇప్పుడు తన సంఘమంతటిలో సాక్ష్యంగా నిలుస్తూ ఉంది. దేవునికి స్తోత్రం.

## యేసే నిజ దేవుడు

మహారాష్ట్రలోని మోల్గి ప్రాంతానికి చెందిన భర్కుండ్ గ్రామంలో లలితా బాయి ఆమె నివసిస్తూ ఉంది. ఆమె భర్త స్థానిక గుడిలో పూజారి. ఆమె ఎంతో కాలంగా కడుపు నొప్పితో బాధపడుతూ ఉండేది. ఆమె భర్త ఆమెను సంఘానికి ప్రార్థనకు హాజరవ్వడానికి ఒప్పుకునేవాడు కాదు. అయితే, ఆమె ఒక రోజు ఎలాగోలా మన సంఘ ఆరాధనకు హాజరయ్యింది. ఆమెను దేవుడు స్పృశించటంతో, అమె కడుపు నొప్పి పూర్తిగా తొలగిపోయింది. ఆ మరుసటి ఆదివారం లలితా బాయి తన భర్తతో కలిసి మందిరానికి వచ్చి, దేవుని మహిమపరిచింది. ఆమె భర్త కూడా, గుడికి సంబంధించిన ఆచారాలన్నిటిని వదలివేసి, మనస్ఫూర్తిగా యేసుక్రీస్తును అంగీకరించాడు.

## 19 సెప్టెంబర్
సోమవారం

**పుట్టిన రోజు**
శ్రీమతి గ్లోరి రాబర్ట్ విలియం, ప్రత్యూష్ నాయక్

# పకువహట్

## రామకృష్ణ ఏలియా & అంజలి

21 గ్రామల్లో సువార్త ప్రకటన జరిగింది. 20 కొత్త నిబంధనలు మరియు 5 బైబిల్స్ పంచాము. 5 గురు ప్రభువునంగీకరించారు. 17 రాత్రి కూడికలు, 7 అవుట్‌రీచ్ కార్యక్రమాలు, 30 ఇంటింట ప్రార్థనలు జరిగాయి. 5 గురు ప్రభువునంగీకరించారు. సిర్జోన్ సోరెన్ ప్రభువు కృప వలన తన 3 ఎకరాల భూమిని తిరిగి పొందుకున్నాడు. తెలియని రోగం నుండి చిన్నపిల్లవాడు హెబ్రోన్ స్వస్థత పొందుకున్నాడు. పన్నాపూర్ ఆరాధన బృందం ఆత్మీయ ఎదుగుదల కొరకు ప్రతి ఇంట ప్రార్థనను క్రమంగా కలిగియుంటున్నారు.

ప్రభువు లోకసంబంధ దేవునిగా చూస్తున్నారు నిజమైన మారుమనస్సు పొందుకొనేటట్లు. విశ్వాసంలో వెనుకపడ్డ చుంకి టుడు, సుర్జు సోరెన్, గణేష్ ముర్ము తిరిగి ప్రభువులో స్థిరపడేటట్లు. పంటలకు మంచి వర్షాల కొరకు, వర్షాలు లేకపోవడం వల్ల ప్రజలు వేరే ప్రాంతాలకు వలస వెళుతున్నారు. దాని వల్ల చదువులు ఆగిపోతున్నాయి, కుటుంబాలు విడిపోతున్నాయి, సహవాస లేమి వల్ల ఆత్మీయంగా జారిపోతున్నారు. 16 సం॥రాల అటమునిని, తన తల్లిదండ్రులు వివాహం కొరకు ఒత్తిడి చేస్తున్నారు. మానసికరుగ్మత నుండి రజిబ్ సోరెన్ విడుదల కొరకు మరియు ఆరాధనకు క్రమంగా వచునట్లు. దొంగ బ్యాంకర్ల మోసం వల్ల రూ.15000/- కోల్పోయిన బ్రిటెన్ టుడు కొరకు, అక్రమ-సంబంధాల, వివాహం కాకుండా కలిసి జీవించడం, చిన్నపిల్లల వివాహాలు వంటి సామాజిక సమస్యలు ఈ ఫీల్డ్‌లో అత్యధికంగా ఉన్నాయి. వీటి నుండి విడుదల కొరకు ప్రార్థించండి.

## స్వస్థతనిచ్చే దేవుడు

పశ్చిమ బెంగాల్లోని మట్ తోలా గ్రామంలో సునీల్ మర్డి అనే మాంత్రిక గురువు ఉండేవాడు. గురు పూజకై అతను అనేకమందిని ప్రోత్సహించేవాడు. అయితే అతని కుటుంబం తరచుగా తీవ్ర అనారోగ్యానికి గురవుతూ ఉండేది. తనవారి ఆరోగ్యం నిమిత్తమయ్యే చికిత్సకు, ఈ గురువు డబ్బులను వెచ్చించలేకపోతూ ఉండేవాడు. ఒకరోజు క్రీస్తును అంగీకరించిన అతని బంధువు అతనికి సువార్తను అందించాడు. దానితో ఆ కుటుంబం అంతా 08.07. 2022న యేసుక్రీస్తును తమ సొంత రక్షకునిగా అంగీకరించింది. రక్షణానంతరం దేవుడు అతనిని, అతని కుటుంబాన్ని స్పృశించడంతో ఆ కుటుంబం వారందరూ మంచి ఆరోగ్యాన్ని పొందారు. దేవునికి స్తోత్రం.

**20 సెప్టెంబర్**
మంగళవారం

**పుట్టిన రోజు**
జాన్ మల్హోత్రా

## ఒడిస్సా
## కియోంఝర్

### ప్రత్యూష్ నాయక్ & లియోన

8 గ్రామల్లో సువార్త ప్రకటన జరిగింది. 39 కొత్త నిబంధనలు మరియు ఒక బైబిల్ పంచాము. 2 గ్రామాల్లో ఫిల్మ్ పరిచర్య జరిగాయి. 39 ప్రదేశాల్లో రాత్రి కూడికలు, యూత్ ట్రైనింగ్ ప్రోగ్రాం, 2 యూత్ మీటింగ్స్ జరిగాయి. సిగర్‌ను దేవుడు దురాత్మబారి నుండి విడిపించాడు. ఇంతు ముండను దేవుడు ఛాతి నొప్పి నుండి స్వస్థతపర్చారు.

మధు జువాంగ్, రైమతి జువాంగ్, శంకర జువాంగ్, ముగుమన జువాంగ్‌లు పరిచర్యకు వ్యతిరేకిస్తుండగా వారి మారుమనస్సు కొరకు. విశ్వాసంలో వెనుకకు వెళ్ళిన జువాంగ్ తెగ ప్రజల కొరకు. భారం కలిగిన స్థానిక సువార్తికుని కొరకు. కిడ్నీ మరియు లివర్ సమస్యతో ఉన్న కిషన్ ఝుంకా సంపూర్ణ స్వస్థత కొరకు. హో మరియు జువాగ్ తెగల మధ్య పరిచర్య మంచిగా జరుగునట్లు.

## రిములి

### శంకర్ & జెలిన్

11 గ్రామల్లో సువార్త ప్రకటన జరిగింది. 45 కొత్త నిబంధనలు మరియు బైబిల్స్ పంచాము. 4 గ్రామాల్లో ఫాలోఅప్ పరిచర్య జరిగింది. 12 రాత్రి కూడికలు జరిగాయి. కొన్ని సంఘం విశ్వాసులను వ్యతిరేకిస్తు కొంతమంది జిల్లా జడ్జి ఫిర్యాదు చేశారు. కానీ అనేక ప్రార్థనల అనంతరం దేవుడు పరిస్థితిని సామరస్యంగా ముగించారు. దురాత్మబారి నుండి సుఖమతి ముండా విడుదల పొందింది.

అనేకులు మతియాల్‌సై చర్చి కొత్తగా వచ్చునట్లు. పంబ్డియా గ్రామంలో చర్చి నిర్మాణం త్వరగా పూర్తయ్యేట్లు. కొత్త గ్రామాల్లో అవట్‌రీచ్ పరిచర్యకై ప్రణాళిక వేయడం జరిగింది, అది ఫలవంతంగా జరుగునట్లు. జరగనున్న మీటింగ్స్ మరియు ప్రోగ్రాంల కొరకు.

**21 సెప్టెంబర్**
**బుధవారం**

ఉపవాస ప్రార్థన దినం

**పుట్టిన రోజు**

కె. ప్రసన్న కుమార్

## ఢెంకనల్

### సంతు మరాండి, సురేష్ మాల్టో

7 గ్రామల్లో సువార్త పత్రికల ద్వారా సువార్త ప్రకటన జరిగింది. 26 కొత్త నిబంధనలు పంచాము. 8 రాత్రి కూడికలు జరిగాయి. 8 గ్రామాల్లో ఫాలోఅప్ పరిచర్య జరిగింది. 17 మంది టీచర్స్‌కు 3 రోజుల పాటు విబిఎస్ ట్రైనింగ్ జరిగింది. తద్వారా వారు 4 ప్రదేశాల్లో విబిఎస్‌లు నిర్వహించారు. ఇద్దరు విశ్వాసుల వివాహం సంఘంలో జరిగింది. ఆ సమయంలో అనేకుల క్రీస్తు సువార్తను ప్రకటించడం జరిగింది. పక్షవాతం నుండి సిదా పుర్తి, సిదా సత్తర్‌లను దేవుడు స్వస్థతపరిచాడు. 4 కుటుంబాలు కొత్తగా ఆదివారం ఆరాధనకు వస్తున్నాయి.

2 సం॥రాల క్రితం ఆగిపోయిన కొరకండి-య చర్చి నిర్మాణాన్ని ప్రారంభించడానికి కొంతమంది విశ్వాసులు మరియు గ్రామస్థులు ఆలోచిస్తుండగా ప్రభువు వారిని నడిపించునట్లు. గ్రామ పెద్ద, గ్రామ గురు, మగంతా ప్రజల వ్యతిరేకత వల్ల నిర్మాణం ఆగిపోయింది. చర్చి నిర్మాణం జరిగి ప్రభువు నామ మహిమార్థం ప్రతిష్టించబడునట్లు. ఛాతినొప్పి మరియు దగ్గుతో బాధపడుతున్న జనో కోలా స్వస్థత పొందకున్నాడు. ఆదివారం ఆరాధనకు వస్తున్న సాబిత్రిని తలనొప్పి మరియు కాలినొప్పి నుండి ప్రభువు స్వస్థపరిచారు.

## జాషిపూర్

### సుకిన్‌లాల్ & జయరాణి, అరవిన్ కుమార్, అబ్రహాం

5 గ్రామల్లో సువార్త ప్రకటన జరిగింది. 5 బైబిల్స్ పంచాము. ఒక చర్చి నిర్మాణం మనడా గ్రామంలో జరిగింది. వేసవి సెలవుల అనంతరం సుకడి హాస్టల్ పిల్లలు తిరిగి వచ్చారు. సిమిల్‌పల్, పిడో, జాషిపూర్‌లలో జరిగిన విబిఎస్‌లలో 280 చిన్నారులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు.

హాస్టల్‌కు కొత్తగా వచ్చిన విద్యార్థులు ఇక్కడి పరిస్థితులకు అలవాటుపడునట్లు. పరిజోతిలో చర్చి నిర్మాణానికి స్థలం కొరకు. బహువాలో చర్చి నిర్మాణం త్వరగా పూర్తగునట్లు. హో జాతి ప్రజల మధ్య దేవుని కార్యం కొరకు. సాత్రాటి, కడగురువా, ప్రుతిలలో చర్చిల నిర్మాణం కొరకు. సక్తి హాస్టల్‌లో నిర్మాణ పనులు ఎటువంటి ఆటంకాలు లేకుండా త్వరగా పూర్తగునట్లు. ట్యూషన్ టీచర్ కుటుంబం విద్యార్థులకు వారి చదువులో సహాయం చేయునట్లు.

**22 సెప్టెంబర్**
గురువారం

# గుజరాత్
## ధబోయ్

### బిదుష & ప్రీతిబాల

10 మంది క్రీస్తులో తమ విశ్వాసాన్ని వ్యక్తపరచుటకు సిద్ధంగా ఉన్నారు. 5 గ్రామాల్లో ఆదివారం ఆరాధన క్రమంగా జరుగుతున్నది. లీలాబెన్ కడుపులో నుండి ట్యూమర్ సురక్షితంగా తీసివేయబడింది.

జరగనున్న పరిచర్యయైన బిలీవర్స్ రిట్రీట్, పెద్దల కూడిక, ట్రైనింగ్ ప్రోగ్రాం కొరకు. పెద్దలు చర్చి నిర్మాణానికి ముందుకు వచ్చి ధన సహాయం చేయునట్లు. కంటిచూపు సమస్యతో బాధపడుతున్న ముఖేష్‌భాయ్ కొరకు. చిన్న పిల్లవాడైన ధృభాయ్ నడవగల్గునట్లు, మాట్లాడునట్లు ప్రార్థించండి.

## సెయింట్ థామస్ స్కూల్, జావడ

### హరిబాబు & పంకజం, పాన్ అగస్టీన్ & జాయ్సి శోభన, వెంకట ప్రవీణ్ & బ్యూల, అల్ఫోన్స్ & షైనీ స్నేహ వర్గీస్, సతీష్ & జయంతి క్రిస్టి, బిజులాల్ & స్టెఫీ, డానియేల్ రాజమణి & సోఫియ, రూత్, మైనా, గాయత్రి ఏంజెల్ రాజ్.

పిపల్‌వాడ గర్ల్స్ హాస్టల్‌లో భారీ వర్ష కారణంగా విద్యుచ్ఛక్తి అధికంగా వచ్చినప్పుడు కూడా ఎటువంటి హాని జరగకుండా దేవుడు కాపాడాడు. విషసర్పాల నుండి దేవుడు స్కూల్ మరియు హాస్టల్ పిల్లలను క్షేమంగా కాపాడుతున్నారు. విద్యార్థులందరు పరీక్షలు మంచిగా రాశారు. హాస్టల్‌కు మంచి వంట మనిషి వచ్చారు. స్కూల్‌కు అవసరమైన లాబరేటరీ వస్తువులు, కంప్యూటర్స్, ప్రొజెక్టర్, ఆంప్లిఫైర్‌ను ప్రభువు దయచేశారు. కొత్తగా 72 అడ్మిషన్స్ జరిగాయి. విద్యార్థులకు లంచ్ సమయంలో ప్రేయర్ ఆరంభించబడింది. మన మిషనరీలచేత 9-12 తరగతుల పిల్లలకు రిట్రీట్ నిర్వహించబడింది.

తన తండ్రిని కోల్పోయిన 5వ తరగతి చదువుతున్న ప్రిన్స్ ఆదరణ కొరకు. వైద్యం నిమిత్తం ఇంటికి వెళ్ళిన విద్యార్థుల కొరకు. కిచెన్ మరియు స్టాఫ్ ఇంటిలో మరమ్మత్తుల పనుల కొరకు. విద్యార్థులు ఆత్మీయంగా, శారీరకంగా ఎదుగునట్లు. జీప్ అవసరత కొరకు. ఆడిటోరియంలో జరగాల్సిన ఎలక్ట్రికల్, కార్పెంటర్, వెల్డింగ్ పనులు త్వరగా పూర్తగునట్లు.

**23 సెప్టెంబర్**
**శుక్రవారం**

## పుట్టిన రోజు

డానియేల్ విజయరాజ్, శ్రీమతి లూర్థు మేరి గిరి బాబు, శ్రీమతి జాస్మిన్ కవిత దేన్‌సింగ్

# సూరత్

## మాథవరాయ్ & జెబతంగం

3 గ్రామాల్లో సువార్త ప్రకటన జరిగింది. 70 మంది క్రొత్తగా ఆరాధనకు వస్తున్నారు. సాయిబాబా కాలనీ, పందేసర పోలీస్ కాలనీ, ప్రియాంక సొసైటీలో దేవుడు కొత్త కాంటాక్ట్స్ అనుగ్రహించారు. మన విశ్వాసి నిస్లేషన్‌హైస్ కుమారుడు క్రిస్ 12 తరగతిలో 75% శాతం మార్కులు సాధించాడు. సత్యం 2 సం॥రాల తర్వాత తన 11వ తరగతిని తిరిగి చదువుతున్నాడు. సమీర్‌భాయ్ ఉద్యోగం పొందుకున్నాడు.

ఎస్ఎంఎస్ అధికారులు చర్చి నిర్మాణానికి స్థలం త్వరగా కేటాయించునట్లు. తమ కుమారుడు ఆల్బర్ట్‌ను కోల్పోయిన రాబర్ట్‌భాయ్ – లావణ్యబెన్‌ల ఆదరణ కొరకు. కడుపులో కాన్సర్‌తో బాధపడుతున్న షర్మిలాబెన్ కొరకు, బైక్ మీద నుండి పడి కాలు విరిగిన అలుభాయ్ కొరకు. తన ఉద్యోగాన్ని కోల్పోయిన పూనంబెన్ భర్త హరేంద్రభాయ్ కొత్త ఉద్యోగం పొందుకునేటట్లు. గమన్‌భాయ్ ఇంటి నిర్మాణం త్వరగా పూర్తగునట్లు, మద్యపాన బానిసైన అతని కుమారుడు దావూద్ విడుదల కొరకు మరియు అతని కూతురు పూజ 10 తరగతి పరీక్షల సిద్ధపాటు కొరకు. నిలేష్‌భాయ్ కుమారుడు క్రిస్ నీట్ ఎగ్జామ్ రాసి యంబిబి యస్ సీట్ సాధించునట్లు.

## ఆయుష్ కు ఆయుష్షు

మధ్యప్రదేశ్‌లోని దబ్రా మిషన్ ఫీల్డ్‌లో నివసించే బబ్లూకు ఆయుష్ అనే 7 ఏళ్ల చిన్నారి ఉన్నాడు. ఆ బాలుడు చాలా చురుకైనవాడు. ఒకానక ప్రత్యేక ప్రార్థనా కూడిక సమయంలో, ఆ బాబు అక్కడ రోడ్డు ప్రక్కన ఉన్న 'ఆటో' ఇంజన్‌ను స్టార్ట్ చేసి, ముందుకు ఊరికించాడు. ఆ చుట్టుపక్కల ఎవ్వరూ లేకపోవడంతో, ఆ వాహనాన్ని ఎవ్వరూ ఆపలేదు. దానితో అది ముందు ఉన్న పెద్ద గోతిలో పడిపోయింది. ఆ ప్రమాద శబ్దానికి బయటకు వచ్చి, ఆ ఆటో పూర్తిగా విరిగిపోవడాన్ని చూసిన వారందరూ, ఆయుష్ ఆటో కిందపడి మరణించి ఉంటాడు అని అనుకున్నారు. అయితే ఆ బాలుడు ఎటువంటి దెబ్బలు తగలకుండా ఆటోలో నుండి మెల్లగా బయటకి రావడాన్ని చూసి, అక్కడి వారందరూ దేవుని ఎంతగానో స్తుతించారు.

**24 సెప్టెంబర్**
శనివారం

**పుట్టిన రోజు**
శ్రీమతి నిర్మల మిత్రన్,

శ్రీమతి శాంతిలాల్ కృష్ణన్ కుమార్

# మహారాష్ట్ర

## మోర్గి

### భరనిధరన్ & సెల్వరాణి

6 గురు ప్రభువునంగీకరించారు. 4 గ్రామాల్లో సువార్త ప్రకటన జరిగింది. 1 ఆరాధన బృందం ఏర్పడింది. 15 కొత్త నిబంధనలు మరియు 6 బైబిళ్ళు పంచాము. 8 గ్రామాల్లో స్త్రీల కూడికలు జరిగాయి. యూత్ బైబిల్ గ్రూప్ ఏర్పాటు చేయబడింది. దురాత్మబారి నుండి జెమ, అంజలి విడుదల పొందారు. 4 సం॥రాల నుండి ఛాతినొప్పితో బాధపడుతున్న రేఖాభాయ్ స్వస్థత పొందింది.

అంగీకరించిన 6 గురు ప్రభువులో స్థిరంగా ఎదుగునట్లు. క్రమంగా ఆరాధనకు వస్తున్న 2 కుటుంబాలు ప్రభువులో తమ విశ్వాసాన్ని బహిరంగపరచునట్లు. 4 సంవత్సరాల నుండి ఛాతినొప్పితో బాధపడుతున్న సక్రాబాయ్ స్వస్థత కొరకు. ఆదివారం ఆరాధనకు వస్తున్న థాజిల్‌భాయ్ పక్షవాతం నుండి స్వస్థత పొందుకొనేటట్లు.

## బొరాడి

### ఓంప్రకాష్ & సప్న

6 గ్రామాల్లో సువార్త ప్రకటన జరిగింది. 25 మంది కొత్తగా ప్రభువునంగీకరించారు. 4 కొత్త నిబంధనలు మరియు 2 బైబిళ్ళు పంచాము. 2 గ్రామాల్లో అవుట్‌రీచ్ మీటింగ్స్ నిర్వహించాము. ఉపవాస ప్రార్థనలు, భజన మీటింగ్‌లు, సండే స్కూల్స్ వివిధ గ్రామాల్లో నిర్వహించాము. రెండు రోజుల స్త్రీల కూడిక మరియు పిల్లల కూడిక నిర్వహించాము. ఫాలోఅప్ మీటింగ్స్ 5 గ్రామాల్లో నిర్వహించాము. 5 గ్రామాల్లో బైబిల్ స్టడీ గ్రూప్‌లు ఏర్పడ్డాయి. గోడ కూలిపోయిన సంఘటనలో గుడ్డాభాయ్‌ను దేవుడు సురక్షితంగా కాపాడాడు.

జరగనున్న ఉపవాస ప్రార్థనలు, భజన్, స్త్రీల కూడికలు, బైబిల్ స్టడీస్ కొరకు. సమితి మంచిగా పనిచేయునట్లు. వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న కవభాయ్ కొరకు. నోటి కాన్సర్ నుండి మున్నాభాయ్, టిబి నుండి రమేష్‌భాయ్, పక్షవాతం నుండి కర్మాభాయ్, గర్భసంచి కాన్సర్ నుండి జందిబాయ్ స్వస్థతల కొరకు.

25 సెప్టెంబర్
ఆదివారం

**పుట్టిన రోజు**
ఆల్బర్ట్ ప్రభాకరన్.ఎన్.

## వడ్‌ఫాలి

### బిద్యూష్ కుమార్ సింగ్ & హెబెల్ హెమ్రోన్

3 గ్రామాల్లో సువార్త ప్రకటన జరిగింది. వర్షాకాల సమయంలో కూడా 7 రాత్రి కూడికల ను నిర్వహించడానికి ప్రభువు కృప చూపారు. ఒక కుటుంబం ప్రభువునంగీకరించారు. విశ్వాసంలో వెనకకు వెళ్ళిన వారు తిరిగి వస్తున్నారు. సికెల్ సెల్ అనెమియా నుండి ప్రభువు గీతాభాయ్ స్వస్థపరిచారు.

ఆరాధనకు క్రమంగా వస్తూ కూడా తమ విశ్వాసాన్ని బహిరంగంగా అంగీకరించని వారి కొరకు. విశ్వాసంలో వెనుకకు జారిన వారి కొరకు. మన మిషనరీలను చేర్చుకొనుటకు వెనుకడుగు వేస్తున్న వారి కొరకు.

## కర్నాటక

## మున్గడ్

### సునీల్ కుమార్ & సంగీత

5 కొత్త నిబంధనలు మరియు 5 బైబిల్స్ పంచాము. 5 గ్రామాల్లోని 50 మందికి సువార్త ప్రకటించాము. తారప్ప మరియు మైలరిలు చొరవతో ప్రత్యేక సంపూర్ణ రాత్రి ప్రార్థన ద్వారా విష్ణుప్రియ దురాత్మలబారి నుండి విడుదల పొందింది. 55 సం॥రాల మాధవ్ పక్షవాతం నుండి స్వస్థతను పొందుకున్నాడు.

రూ.75 వేల లోన్ తిరిగి కట్టలేకపోవడం వల్ల కోర్టు కేసులో ఉన్న సరోజ కొరకు. వివాహమై 6 సం॥రాలైన రాజు-క్రిప కుటుంబానికి దేవుడు బిడ్డను అనుగ్రహించునట్లు. 3 లక్షల అప్పుల బాధతో మంత్ర ప్రయోగం వలన మద్యపాని-యైన మంజునాథ కుటుంబం విడుదల కొరకు. ఒంటరిగా జీవిస్తున్న వీరమ్మ తన కుమారుడు మరియు కోడలి ద్వారా అంగీకరించబడి వారితో కలిసి జీవించునట్లు.

## 26 సెప్టెంబర్
సోమవారం

**పుట్టిన రోజు**
రెబకమ్మ పాల్, సీఖోతాంగ్ జౌ

## షిగ్గాన్

### సునీల్ కుమార్ & సంగీత

15 గ్రామాల్లో సువార్త ప్రకటన జరిగింది. 30 కొత్త నిబంధనలు మరియు 12 బైబిల్స్ పంచాము. శ్వాస సంబంధిత సమస్య నుండి దేవుడు గనవ, ఎల్లవలను; థైరాయిడ్ నుండి సునీతను; హైఫీవర్ నుండి రఘనను స్వస్థపరిచారు.

6 నెలల నుండి కాన్సర్‌తో బాధపడుతున్న నీలమ్మ కొరకు. మోకాలి నుండి ఇన్‌ఫెక్షన్ వల్ల నల్లగా మారిన ఎల్లుప్పకు స్వస్థత కొరకు. టిబి నుండి నబ్బి సాహెబ్ స్వస్థత కొరకు. శివాజి, మంజు, రీటాలకు తగిన జీవిత భాగస్వాముల కొరకు.

## ఆంధ్రప్రదేశ్

## మదనపల్లె

### వెంకటేశన్ & శశికళ

వలసపల్ల, మొలకలదిన్నెలలో సువార్త అనుకూలంగా ఉన్న పరిస్థితులను బట్టి. 5 కొత్త నిబంధనలు పంచాము. దురాత్మబారి నుండి చినపమ్మ విడుదుల పొందింది. రమేష్ మద్యపాన బానిసత్వం నుండి విడుదల పొందాడు. డే కేర్ సెంటర్‌లో పనిచేస్తుండగా విద్యుత్ షాక్ నుండి దేవుడు ఛార్లెస్‌ను కాపాడారు.

చంద్రమ్మ, నందిని, మరక్క, సీనమ్మ, సుబ్రమణి, నాగవేణి, సంధ్య, సరసక్క, సరేంద్ర, గాయత్రిలు తమ విశ్వాసాన్ని బహిరంగపరచునట్లు. ఈ ప్రాంతంలో సువార్త పరిచర్యకు అనేకులు ముందుకు వచ్చునట్లు. గణేష్ - శాంభవిల ను దేవుడు బిడ్డతో ఆశీర్వదించునట్లు. అనారోగ్యంతో మంచాన ఉన్న వెంకటరమణవ-ృమను తన కుటుంబం మంచి చూసుకునేటట్లు. అంజలి విశ్వాసంలో తిరిగి బలపడునట్లు.

### చలించని విశ్వాసం

జమ్మూ రాష్ట్రంలోని నరోత్ మిషన్ ఫీల్డుకి చెందిన పిల్లర్ గ్రామంలో అనిత అనే విశ్వాసురాలు నివసిస్తుంది. ఆమె రాజ్ పుత్ కుటుంబానికి చెందింది. ఆమె క్రైస్తవురాలిగా జీవిస్తున్న కారణంగా ఆమె ఇద్దరు కుమారులు - ఇద్దరు కోడళ్లు ఆమెను చావబాది, ఆమె బైబిల్‌ని సైతం తగలబెట్టారు. అంతటితో ఆగక, క్రైస్తవ వ్యతిరేక శక్తులను ఇంటికి పిలిపించి ఆమెను బెదిరించారు. అయినా ఆమె బెదరక , క్రీస్తు విశ్వాసంలో స్థిరంగా నిలబడి, ఆరాధనలకు హాజరవుతూనే ఉంది. దేవునికి స్తోత్రం!!

27 సెప్టెంబర్
మంగళవారం

# దామలచెరువు

## జాన్ డేవిడ్ రాజ్ & జ్ఞానశేఖరి, అనిల్ & ప్రశాంతి

4 ప్రదేశాల్లో విబిఎస్ నిర్వహించగా 75 మంది పిల్లలు హాజరయ్యారు. లీడర్‌షిప్ ట్రైనింగ్ జరిగింది. పని చేసే చోట విద్యుత్ షాక్ నుండి రాణి రక్షించబడింది. మన ప్రార్థనలకు జవాబుగా యాక్సిడెంట్ వలన మంచాన పడ్డ కిరుబా పార్వతి తిరిగి నడవగలుగుతుంది. అనేక కఠిన పరిస్థితుల మధ్య క్షేమంగా దానమ్మ ఇద్దరు బిడ్డలకు జన్మనిచ్చింది. ప్రార్థన ద్వారా లోకేష్-బ్యూలారాజ తిరిగి కుటుంబంగా కలిసి జీవిస్తున్నారు. విశ్వాసంలో వెనుకబడ్డవారు తిరిగి బలపడునట్లు. పక్షవాతం వలన నడవలేని స్థితిలో కూడా సొలొమోన్ రమేష్ క్రమంగా సంఘ ఆరాధనకు వస్తున్నాడు. తనకు అవసరమైన ట్రైసైకిల్ కొరకు, తన భార్యకు మంచి ఉద్యోగం కొరకు. ఆషాగ్రేస్, సాతిరాక్, క్రిష్టి, రెడ్డి ప్రశాంత్, మెషక్‌లు పరీక్షలు రాయడానికి సిద్ధపడుతున్నారు. ఎస్తేరమ్మ గృహంలో సమాధానం కొరకు మరియు రక్షణ కొరకు. తన ఇంటిలో దురాత్మ ప్రభావంతో ఇబ్బందిపడుతున్న జాన్సన్ విడుదల కొరకు. కస్టమ్స్‌లో ఉద్యోగం పొందిన ప్రశాంత్ క్రమంగా సంఘానికి వచ్చునట్లు. మద్యపాన బానిసత్వం నాగముని విడుదల కొరకు. అవిశ్వాసిని వివాహం చేసుకున్న బ్లెస్సీ అశ్విని, తన భర్తను ప్రభువులో నడిపించునట్లు. పక్షవాతంతో ఉన్న వీరేపుతిర-య్య స్వస్థత కొరకు. లూథియమ్మ విశ్వాసంలో స్థిరంగా నిలబడునట్లు.

28 సెప్టెంబర్
బుధవారం
ఉపవాస ప్రార్థన దినం

# కలకడ

## వేదియప్పన్ & లక్ష్మి

100 కొత్త నిబంధనలు, 50 సువార్త పత్రికలు, ఒక బైబిల్ పంచాము. 141 మంది చిన్నారులు 4 ప్రదేశాల్లో జరిగిన విబిఎస్‌లకు హాజరయ్యారు. చిన్నకువల్, వరిపల్లి, మొలకుండపల్లి, బంగారువనలవల్లిలలో జరుగుతున్న ఆరాధనకు కొత్త వ్యక్తులు వస్తున్నారు.

భర్తను పోగొట్టుకున్న రతియమ్మ ఆదరణ కొరకు. ఛాతిలో ట్యూమర్ తొలగింపుకు ఆపరేషన్‌ను వెళ్ళనున్న లచ్చి కొరకు. యాక్సిడెంట్‌కు గురైన వెంకటరమణమ్మ కొరకు. న్యూరో సమస్యతో బాధపడుతున్న శాంతమ్మ కొరకు. గంగాధర్, రామ్మోహన్, బాలాజి, సోమశేఖర్‌లు సువార్త వ్యతిరేకిస్తున్నందున వారి మారుమనస్సు కొరకు. జరగనున్న పరిచర్య కొరకు.

# అనంతపూర్

## దేబదత్త లిమ్మ & సోనియా రాణి

120 సువార్త పత్రికలు పంచాము. 7 గ్రామాల్లో అవుట్‌రీచ్ ప్రోగ్రాంలు జరిగాయి. టైఫాయిడ్ నుండి రత్నమ్మ, డెంగ్యూ నుండి రూబెన్ డేవిడ్, నిద్రలేమి నుండి నవదీప్, ఛాతిలో ఆపరేషన్ నుండి నర్సప్ప, కాలి ఫాక్చర్ నుండి కీర్తిలు స్వస్థత పొందుకున్నారు. దురాత్మబారి నుండి అంజినమ్మ, ఉమాదేవిలు విడుదల పొందారు.

చికెన్‌గున్యా, టైఫాయిడ్ వలన హాస్పటల్‌లో అడ్మిట్‌యైన నళిని మరియు నాగమ్మ స్వస్థత కొరకు. చెవిలో ఇన్‌ఫెక్షన్ నుండి ప్రతూస, లంగ్ ఇన్‌ఫెక్షన్ నుండి శివమ్మ, గొంతు కాన్సర్ నుండి ఉమాదేవి, నిర్మల, అంజినమ్మ, రామానిజమ్మ, భారతిల స్వస్థత కొరకు. 12వ తరగతి విద్యార్థులు మంచి ఫలితాల కొరకు. అరుణ, అనిత, ఇంద్రాణి, పున్యవతిలకు సరైన జీవిత భాగస్వాముల కొరకు.

## 29 సెప్టెంబర్
### గురువారం

**పుట్టిన రోజు**
సుషాజిత సేనాపతి

# తమిళనాడు
## అన్‌చెట్టి

### డేవిడ్ నికోల్సన్ & ఇవి

3 గ్రామాల్లో సువార్త ప్రకటన జరిగింది. 2 ప్రభువు నంగీకరించారు. 10 కొత్త నిబంధనలు, 1 బైబిల్, 25 సువార్త పత్రికలు పంచాము. వివాహమైన అనేక సం॥రాల తర్వాత సెమిల బిడ్డకు జన్మనిచ్చింది.

కొటియావూర్, జీకందహల్లి, తిమ్మన్‌తోటి, వీరనపల్లి, తాండియన్, మరియులన్, పుదుర్, దేవన్‌తోటి, సింగకొట్టై, అంజెట్టి, సీతానందపురం, వనతుపెట్టైలలో సువార్తకు ద్వారాలు తెరువబడుటన్లు. పీటర్, అర్ముగం, ఝాన్సీ, రసిద, రామకృష్ణ, విజయలక్ష్మి, మల, అముద, సంగీత, జయ, ప్రియ, రహిల, శాంతి కుటుంబాలు ప్రభువులో విశ్వాసముంచడానికి సిద్ధంగా ఉన్నారు. మోహనమ్మ చెవిలో సమస్య, శేఖర్, చంద్రశేఖర్, ధాయకుమార్‌లు గుండెలో సమస్య, ధనంకు కడుపులో ట్యూమర్, ప్రేమకు కంటి సమస్యల నుండి స్వస్థత కొరకు. తమ కాళ్ళను కదల్చలేని స్థితిలో ఉన్న 7 సం॥రాల మనస్సో, 12 సం॥రాల రసిదాల స్వస్థత కొరకు.

## పైసా ఖర్చు లేకుండా ప్రార్థనతో స్వస్థత

మధ్యప్రదేశ్‌లోని నేపాల్ ఫీల్డ్‌లోని తుకాయ్ ధడ్ సంఘంలో శోబారామ్ అనే మంచి విశ్వాస జీవిస్తున్నాడు. అతనికి సుమారు 60 సంవత్సరాలు ఉంటాయి. గత 2 సంవత్సరాలుగా- అతని ఆరోగ్య, కుటుంబ, వ్యవసాయ పరిస్థితులు ఏమీ బాగుండటం లేదు. అయితే అతను స్థిర విశ్వాసంతో జీవిస్తూ ఉన్నాడు. అతని కుటుంబంలో ఉన్న వారందరి కంటే అతడికి తరచుగా ఎక్కువసార్లు జ్వరం వస్తుంది. అది కూడా అత్యధిక మోతాదులో వస్తుంది. ఇది వారికి సహజ అనుభవం. జ్వరం వచ్చిన ప్రతిసారీ అతను 1,000 నుండి 1,500 రూపాయల వరకు చికిత్సకు వెచ్చించవలసి వస్తూంటుంది. గత నెలలో అతనికి మరలా తీవ్ర జ్వరం వచ్చింది. నుదురు కాలిపోతూ ఉంది. అయితే, అతను దాన్ని పెద్దగా పట్టించుకోక ప్రార్థన చేసుకున్నాడు. దేవుని మహా కృప వలన ఈసారి అతను ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టకుండానే జ్వరం పూర్తిగా తగ్గిపోయింది. ఇలా అతని జీవితంలో ఎన్నడూ జరగలేదు. దేవునికి స్తోత్రం. హల్లెలూయ.

**30 సెప్టెంబర్**
**శుక్రవారం**

**పుట్టిన రోజు**
శ్రీమతి తుంపా చౌదరి ఓంప్రకాష్

## తిరువళ్ళూర్

### పాల్ ఆనందన్ & శారా జ్యోతి

పాము కాటు నుండి దచ్చిన మూర్తి రక్షించబడ్డాడు. కంతా, కస్తూరి, కవిత తల్లి ప్రభువులో ఎదుగుతున్నారు. వేణుగోపాలపురం సువార్త విన్నవారందరు.

ఇంద్రాణి, పద్మావతిల ఇంటి నిర్మాణం కొరకు. ముతుకొండరపల్లిలో 8,10,12 తరగతి పిల్లలు తమ చదువును కొనసాగించునట్లు. తల్లిదండ్రులు చదువు యొక్క ప్రాధాన్యతను గుర్తించునట్లు. సెల్వి భర్త మద్యపాన బానిసత్వం నుండి విడుదల పొందునట్లు. కవిత భర్త గోవర్ధన్ ప్రభువునందు విశ్వాసముంచునట్లు.

## మెచెరి

### ధర్మరాజ్ & మరియసెల్వి

మార్కు సువార్త బుక్‌లెట్స్ పంచాము. మరియప్పన్ తన ఆరోగ్య సమస్యల నుండి స్వస్థత పొందాడు. అమరం గ్రామానికి చెందిన రాజీవ్‌గాంధీ, పవిత్ర, ఎస్తేర్ పూన్‌గోతాయ్ మంచి ఉద్యోగాలు పొందుకున్నారు.

చెవిలో సమస్య నుండి శివరాజ్ స్వస్థ కొరకు. శ్వాస మరియు గుండెలో సమస్య నుండి కన్నియన్ స్వస్థత కొరకు. దురైసామి కుటుంబం ప్రభువునంగీకరించునట్లు. మద్యపాన అలవాటు నుండి శేఖర్, రమేష్, సెల్వరాజ్, పశుపతి, కుమార్, రవికుమార్, మురుగన్‌ల విడుదల కొరకు. అమరం మరియు పుక్కంపట్టి గ్రామ ప్రజలు ప్రభువును ఎరుగునట్లు.

## దేవుని కృపా జల్లులు

ఉత్తరప్రదేశ్‌లోని కైంగంజ్‌కి చెందిన మన విశ్వాసియైన విజయలక్ష్మి తన పొలంలో మొక్కజొన్నలను నాటింది. ఆమె మోటారు బోరు చెడిపోయింది. విత్తనాలు మొలకెత్తడానికి తగినన్ని నీళ్ల దొరకలేదు. ఇరుగు పొరుగు పొలాల వారు, ఆమెకు నీళ్ల ఇవ్వటానికి ఇష్టపడలేదు. నిస్సహాయ స్థితిలో ఆమె దేవునికి మొఱ్ఱపెట్టగా, దేవుడు ఒక రాత్రి అంతా వర్షపు జల్లులు కురిపించి, విత్తనాలు మొలకెత్తడానికి తగినన్ని నీళ్లను సమకూర్చారు. దేవునికి స్తోత్రం!

# FINANCE DEPARTMENT




## FMPB Bank Account details for sending the offering through online transaction

A/c Name: **FRIENDS MISSIONARY PRAYER BAND**

ICICI - A/c No. 602701216912 - IFS Code ICIC0006027 - Branch: Anna Nagar

**ICICI Bank UPI ID: fmpb01@icici**

SBI - A/c No. 10402752621 - IFS Code SBIN0000987 - Branch: Ambattur

Indian Bank - A/c No. 406157474 - IFS Code IDIB000A599 - Branch: Venkatapuram

**Kindly contact us at: finance@fmpb.org, WhatsApp: 7904648270**

## FOR THE KIND ATTENTION OF SUBSCRIBERS AND SUPPORTERS

The Payment Gateway of State Bank of India through internet is enabled for the contributors of FMPB. You are requested to avail the facility to remit the money.

You are requested to inform the purpose for which the money you deposit through **FMPB SB COLLECT** website.

To enter the gateway, please type '**FMPB SB COLLECT Online subscription**' and provide other details to make your transaction complete. This will help us to know your identity immediately and respond quickly to send receipts and acknowledgements.




In google search type: **FMPB SB Collect**

it will show **State Bank Collect - Online SBI**

**Tick the box**

☑ (Click check box to proceed for payment)

**Proceed**

State of Corporate / Institution: Select **All India**

Type of Corporate / Institution:
Select **Religious Institutions**

**Go**

Religious Institutions Name: **Friends Missionary Prayer Band**

**Submit**

Select Payment Category: **Donations and subscriptions**

# 379 మిషనరీ ఆల్బం

రెవ. ఇమ్మానుయేల్ ముర్ము గారు, దైవభక్తి గల క్రైస్తవ తల్లిదండ్రులైన శ్రీ హర్మా ముర్ము - శ్రీమతి సలోమి మరాండి గార్లకు అస్సాంలోని కొక్రాజ్ హర్ జిల్లాలో జన్మించారు. వారి తండ్రిగారు, నార్తన్ ఇవాంజెలికల్ లూథరన్ చర్చ్ (ఎన్ఈఎల్సి) నందు సంపూర్ణ పరిచర్య చేస్తూ ఉండగా, వారి తల్లి గారు మహిళా బృంద నాయకురాలిగా పరిచర్య చేసేవారు. సహో. ఇమ్మానుయేల్ గారు చిన్ననాటి నుండి క్రైస్తవ ఆధ్యాత్మికతలో క్రమశిక్షణ పొందుతూ, పెరిగి పెద్దవారయ్యారు. ఆయన మిషన్ స్కూలు, హాస్టల్లో ఉంటూ, తన విద్యాభ్యాసం గావిస్తూ సంఘ కార్యక్రమాల్లో ఎంతో చురుకుగా పాల్గొనేవారు. 1996 సంవత్సరంలో అస్సాంలో నాటి జాతుల మధ్య జరిగిన కొట్లాటల్లో- వీరు తన డిగ్రీ పట్టాతో పాటు, సమస్తాన్ని అగ్ని ప్రమాదంలో కోల్పోయారు. ఈ సంఘటన ఆయనకు ఎంతో చేదు అనుభవాన్ని అందించింది. దానితో, ఆయన తన జాతి వారిని సంరక్షించుకోవాలనే ఉద్దేశంతో , మిలిటెంట్ గ్రూపులలో చేరి ఎంతో చురుకుగా పనిచేస్తూ, క్రైస్తవ క్రమశిక్షణలకు దూరమై, విచ్చలవిడి- సుఖ జీవితాన్ని జీవించారు. అయితే ఆయన ఆ బృందంలో జీవిస్తూ ఉన్నప్పుడు ,ఒకరోజు ఒక చెట్టు కింద కూర్చొని ఒంటరిగా ఆలోచిస్తున్నప్పుడు- దేవుడు, మత్తయి 6:33 ద్వారా ఆయనతో మాట్లాడారు. ఆ విధంగా దేవుని పిలుపు అందుకున్న ఆయన, ఆ జీవితాన్ని వదలివేసి, తన జీవితాన్ని దేవునికి సంపూర్ణంగా సమర్పించుకున్నారు.

1997లో ఎఫ్ఎంపిబిలో చేరిన ఆయన, కలకత్తాలో వాలంటీర్గా పరిచర్య చేస్తూ, అక్కడి బుంటెయిన్ థియాలజీ కళాశాల నందు వేదాంత విద్యను అభ్యసించారు. 2002లో, ఉత్తరప్రదేశ్లోని కచువలో మిషనరీ శిక్షణ పూర్తి చేసుకుని సంపూర్ణ కాల మిషనరీగా ఎఫ్ఎంపిబిలో చేరారు. తరువాత , పశ్చిమ జోన్ జీపు బృంద సభ్యునిగా పరిచర్య చేశారు. 2003 నుండి 2021 వరకు వద్రా మిషన్ ఫీల్డ్ నందు, ఆ తర్వాత రాజ్పురి మిషన్ ఫీల్డ్ నందు, రాంఘర్ మిషన్ ఫీల్డ్ నందు, చందన చిల్డ్రన్ హోమ్ నందు, ఐజ్వాల్ మొబిలైజేషన్ పరిచర్య నందు పరిచర్య చేసి, సంతాల్ పశ్చిమ బెంగాల్ రీజియన్ ప్రాంతీయ కార్యదర్శిగా, రాణిగంజ్ ఫీల్డ్ పరిచర్యకు తిరిగి వచ్చారు.

సహో. ఇమ్మానుయేల్ గారు 2004 ఫిబ్రవరి 9న సహోదరి నీలా హస్డక్తో పరిశుద్ధ వివాహంలో జత చేయబడ్డారు. ఈమె, లెఫ్టినెంట్ నతానియల్ హస్డక్ - శ్రీమతి ఈల హెమ్రోమ్ గారికి జన్మించిన ఎనిమిది మంది పిల్లలలో, ప్రథమరాలు. నీలా గారి తల్లిదండ్రులు ఆమెను క్రైస్తవ విశ్వాసంలో చక్కగా పెంచి పెద్ద చేశారు. బిఏ విద్యను పూర్తి చేసిన తర్వాత ఏదైనా ఉద్యోగం చేయాలని ఆమె ఎంతో ప్రయత్నించారు. ఆ సమయంలో, నశించిపోతున్న ఆత్మల కొరకు ఎంతో పరిచర్య చేస్తున్న ఎఫ్ఎంపిబి పరిచర్య ఈమెకు పరిచయం కావడంతో, తన జీవితాన్ని ప్రభువు పరిచర్యకు సమర్పించుకున్నారు. 1997లో ఎఫ్ఎంపిబిలో చేరిన ఈమె, చెన్నై మొబిలైజేషన్ పరిచర్యలోను, నవోదయ బృందంలోనూ పరిచర్య చేశారు. 1998లో, ఉత్తరప్రదేశ్ - ఝాన్సీ నందు మిషనరీ శిక్షణను పూర్తి చేసుకొని, మండ్రో మిషన్ ఫీల్డ్లోని - గొడ్డ స్త్రీల, పిల్లల పరిచర్య చేశారు.

ప్రస్తుతం, ఈ దంపతులు 2021 నుండి సంతాల్ దుమ్కా ప్రాంతంలోని పకూరియ మహేష్ పూర్ మిషన్ ఫీల్డులో పరిచర్య చేస్తున్నారు. దేవుడు, వీరిని అర్జున్ ఆగస్టీన్ ముర్ము అనే కుమారునితో ఆశీర్వదించగా , ఇప్పుడు అతను సంతోష విద్యాలయంలో 7వ తరగతి చదువుతున్నాడు. ఈ కుటుంబాన్ని మీ ప్రార్థన లలో ఎత్తి పట్టుకోండి.



## రెవ. ఇమ్మానుయేల్ & నీలా కుటుంబం




***Published by:*** S. Sutharsan Thomas Jeyaraj on behalf of Friends Missionary Prayer Band from 29, High School Road, Ambattur, Chennai 600 053. Tel. 044-2657 0404 E-mail: info@fmpb.org ***Printed by:*** Rasi Graphics (P) Ltd. No. 40, Peters Road, Royapettah, Chennai - 600014. ***Editor: S. Sutharsan Thomas Jeyaraj***